ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
మే 20, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



# కండిషన్స్ అప్లయ్..

## రాష్ట్ర మంత్రివర్గ భేటీకి షరతులతో అనుమతిచ్చిన ఈసీ

- జూన్ 4లోపు చేయాల్సిన అత్యవసర అంశాలపైనే చర్చించాలి
- రుణ మాఫీ, ఉమ్మడి రాజధానిపై మాట్లాడొద్దు
- ఎన్నికల్లో భాగమైన అధికారులు పాల్గొనొద్దు
- షరతులు విధించిన కేంద్ర ఎన్నికల సంఘం
- నేడు సచివాలయంలో కేబినెట్ సమావేశం
- ధాన్యం కొనుగోళ్లు, అకాల వర్షాలు, వానాకాలం పంటల ప్రణాళికపై భేటీలో చర్చ!

హైదరాబాద్, మే 19 : ఒక రోజంతా కొనసాగిన ఉత్కంఠకు తెరదించుతూ.. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) అనుమతిచ్చింది. అయితే, కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో జూన్ 4లోపు చేయాల్సిన అత్యవసరమైన అంశాలనే చర్చించాలని షరతు విధించింది. ముఖ్యంగా రైతు రుణ మాఫీ, హైదరాబాద్ ఉమ్మడి రాజధాని వంటి అంశాలను భేటీలో చేపట్టకూడదని పేర్కొంది. ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములైన అధికారులు సమావేశంలో పాల్గొనకూడదని స్పష్టం చేసింది. ఆదివారం ఈసీ నుంచి ఈ మేరకు సమాచారం రావడంతో.. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు క్యాబినెట్ భేటీ ఉంటుందని సీఎం శాంతకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశంపై మంత్రులందరికీ సమాచారం చేరవేశారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు కూడా దీనికి హాజరుకానున్నారు. కాగా, రాష్ట్రంలో ఈ నెల 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగియడంతో.. శనివారం మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం భావించింది. కోడ్ ఉన్నందున అనుమతి కావాలంటూ సీఈసీకి లేఖ రాసింది. వారినుంచి సమాధానం వస్తుందని శనివారం మధ్యాహ్నం నుంచి సీఎంతో పాటు మంత్రులు సచివాలయంలో ఎదురుచూశారు. అనుమతి రాకపోవడంతో రాత్రి 7 గంటల తర్వాత వెనుదిరిగారు. సోమవారం వరకు చూసి, స్పందన రాకుంటే మంత్రివర్గమే ఢిల్లీకి వెళ్లి ఎన్నికల సంఘాన్ని కలుస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అయితే, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాసరాజ్ సీఈసీ అధికారులతో చర్చించడం.. షరతులతో కూడిన అనుమతి రావడంతో సస్పెన్స్ వీడింది. మరోవైపు ఈసీ షరతులను దృష్టిలో ఉంచుకుని..

(మిగతా 2వ పేజీలో)

## గుడుల పేరుతో మేం ఓట్లడగలేదు: కేటీఆర్



యాదాద్రి భువనగిరిజిల్లా: మేకిన్ ఇండియా, స్టాండప్ ఇండియా, డిజిటల్ ఇండియా అని ప్రధాని మోదీ మాట్లాడిన మాటలు నెరవేరలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. భువనగిరిలో ఆదివారం(మే19) జరిగిన వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికల బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. 'మోదీ గుడి కట్టినం అని ఓట్లు అడుగుతుండు. మేం కూడా గుడి నిర్మించాం. గుడి పేరుతో ఓట్లు అడగలేదు. మేము ప్రాజెక్టులు కట్టాం. అవికూడా దేవుళ్ళ పేరు మీద కట్టాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు నాట్లు వేస్తున్నప్పుడు రైతు బంధు వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఓట్లు వేస్తున్నప్పుడు మాత్రమే రైతులకు రైతు బంధు వేస్తున్నారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామకపత్రాలు ఇచ్చి నేనిచ్చా అని చెప్పుకోవడానికి రేవంత్‌రెడ్డికి సిగ్గుండాలి. ఒక వైపు బిట్స్ బిలాని చదువుకున్న అభ్యర్థి ఉన్నాడు. మరోవైపు బ్లాక్ మెలర్, లాబీయింగ్, పైశాచిక ఆనందం పొందే అభ్యర్థి ఉన్నాడు. ఎవరికి ఓటు వేయాలో పట్టభద్రులు తేల్చుకోవాలి'అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## పర్వతాల్లో కుప్పకూలిన ఇరాన్ అధ్యక్షుడు ప్రయాణిస్తున్న హెలికాప్టర్



ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ పర్వత ప్రాంతాల్లో కుప్పకూలింది. ఇరాన్ విదేశాంగ మంత్రి హెూసేన్ అమీర్ అబ్దొల్లాహియాన్ కూడా అదే హెలికాప్టర్ లో ప్రయాణిస్తున్నారు. వీరు ఇరాన్-అజర్ బైజాన్ సరిహద్దుల్లో ఓ ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో పాల్గొని తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో పర్వత ప్రాంతాల్లో దట్టమైన మంచులో చిక్కుకుని హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ప్రమాదం నుంచి ఇరాన్ అధ్యక్షుడు, విదేశాంగ మంత్రి బతికి బయటపడే అవకాశాలు చాలా తక్కువ అని ఓ అధికారి వెల్లడించారు. తమకు ఇప్పటికీ ఆశలు ఉన్నాయని, కానీ సంఘటన స్థలం నుంచి అందిన సమచారం ఆందోళన కలిగించేదిగా ఉందని అన్నారు. కాగా, ప్రతికూల వాతావరణం కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. 63 ఏళ్ల ఇబ్రహీం రైసీ తన రెండో ప్రయత్నంలో 2021 ఎన్నికల్లో గెలిచి ఇరాన్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. నైతికత చట్టాలను మరింత కట్టుదిట్టం చేయడం, ప్రభుత్వ వ్యతిరేక గళాలను నిర్దాక్షిణ్యంగా అణచివేయడం, ప్రపంచ శక్తులతో అణుచర్చలు వంటి అంశాలతో ఇబ్రహీం రైసీ పాలన కొనసాగుతోంది.



## హరిత నిర్మాణాలకు సర్కారు ప్రోత్సాహం

'గ్రీన్ ప్రాపర్టీ షో'లో భట్టివిక్రమార్క

## వేలాది కేజ్రీవాల్‌లు పుట్టుకొస్తారు!

అరెస్టులతో ఆప్‌ను నాశనం చేయలేరు

ప్రధాని మోదీకి కేజ్రీవాల్ హెచ్చరిక



## కాంగ్రెస్, దాని మిత్రపక్షాల సీఎంలకు ఇదే నా సవాల్: ప్రధాని మోదీ

ఉత్తరాది రాష్ట్రాల్లో మోదీ ఎన్నికల ప్రచారం





## ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

::: మంత్రి పొంగులేటి

# సాయి సామ్రాట్ కాలనీ డ్రైనేజ్ సమస్య పరిష్కరిస్తా

## కాలనీ వాసులకు, కార్పొరేటర్ అనిల్ యాదవ్‌కు హామీ ఇచ్చిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్, వార్త మిర్రర్ : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్ లోని సాయి సామ్రాట్ నగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజ్ అవుట్ లెట్, వర్షపు నీరు అవుట్ లెట్ లేక ఇటీవల కురుస్తున్న వర్షాలతో సతమౌతమవుతున్నారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి స్థానిక కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సాయి సామ్రాట్ నగర్ కాలనీవాసులతో కలిసి ఎమ్మెల్యేకు 16వ వార్డు డివిజన్ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ వినతి పత్రం అందజేశారు. సాయి సామ్రాట్ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వెంటనే స్పందించి సమస్యను పరిశీలించడానికి సాయి సామ్రాట్ నగర్ కాలనీకి విచ్చేసి డ్రైనేజ్ అవుట్ పరిశీలించారు. త్వరలో శాశ్వత పరిష్కారం కొరకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మధు , కాలనీ అసోసియేషన్ సభ్యులు కళ్యాణ్ , పూర్యా నాయక్ , భాస్కర్ రెడ్డి , శ్రీధర్ రెడ్డి , నరసింహాచారి , వెంకన్న నాయక్ , విమల్ శుక్లా , మురళీధర్ రెడ్డి, రాములు నాయక్ , కాలనీ మహిళలు , కాలనీవాసులు పాల్గొన్నారు.

# వేలాది కేజ్రీవాల్‌లు పుట్టుకొస్తారు!

## అరెస్టులతో ఆప్‌ను నాశనం చేయలేరు.. ప్రధాని మోదీకి కేజ్రీవాల్ హెచ్చరిక



న్యూఢిల్లీ, మే 19: ఒక్క కేజ్రీవాల్‌ను అరెస్టు చేస్తే భరతమాత వేలాది మంది కేజ్రీవాల్‌లకు జన్మనిస్తుందని ప్రధాని మోదీని ఆమ్‌ఆద్మీపార్టీ (ఆప్) అధినేత, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ హెచ్చరించారు. అరెస్టుల ద్వారా ఆప్‌ను నాశనం చేయలేరని, ఆప్ ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని, అది ఒక ఆలోచనాధార అని చెప్పారు. ఎంపీ స్వాతి మలివాల్‌పై దాడి కేసులో తన వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్‌ను పోలీసులు అరెస్టు చేసిన నేపథ్యంలో బీజేపీ ప్రధాన కార్యాలయం ముట్టడికి కేజ్రీవాల్ శనివారం పిలుపునిచ్చారు. పార్టీ కీలక నేతలను అరెస్టు చేసి జైలుకు పంపించటం ద్వారా ఆప్‌ను నాశనం చేయాలని మోదీ కుట్ర పన్నారని, అందుకే బీజేపీ హెడ్‌ఆఫీసుకు అందరమూ వస్తామని, తమలో ఎవరినైనా అరెస్టు చేసుకోవచ్చంటూ మోదీకి సవాల్ విసిరారు. ఈ మేరకు బీజేపీ ఆఫీసుకు ఆప్ నేతలు, కార్యకర్తలతో కలిసి కేజ్రీవాల్ ఆదివారం మధ్యాహ్నం తరలివెళ్లారు. వారిని పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడుతూ.. ఆప్ వేగంగా ఎదగటాన్ని చూసి మోదీ తట్టుకోలేకపోతున్నారని, పార్టీని నాశనం చేయటానికి 'ఆపరేషన్ ఝూడూ (చీపురు)'ను ప్రారంభించారన్నారు. దాంట్లో భాగంగానే తనతోపాటు పార్టీ ముఖ్య నేతలను జైలుకు పంపించారని, మరింత మంది ఆప్ నాయకులను అరెస్టు చేయనున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని తీవ్రమైన సవాళ్లు ఎదురుకానున్నాయని, వాటిని ఎదుర్కోవటానికి ఆప్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. పార్టీ బ్యాంకు ఖాతాలను స్తంభింపజేస్తారని, పార్టీ ఆఫీసును కూడా లాక్కొని రోడ్డు మీదికి ఈడుస్తారని.. వాటన్నింటికీ సిద్ధంగా ఉండాలని ఆప్ శ్రేణులకు సూచించారు. నిరసన కార్యక్రమంలో ఆప్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఢిల్లీ మంత్రులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా, స్వాతిమలివాల్‌పై దాడికి సంబంధించి బిభవ్‌కుమార్‌ను ఢిల్లీలోని స్థానిక కోర్టు ఐదు రోజులపాటు పోలీసు కస్టడీకి అప్పగించింది. ఈ కేసులో ఢిల్లీ పోలీసులు సీఎం నివాసంలోని సీసీటీవీ డిజిటల్ వీడియో రికార్డర్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# హరిత నిర్మాణాలకు సర్కారు ప్రోత్సాహం



## 'గ్రీన్ ప్రాపర్టీ షో'లో భట్టివిక్రమార్క

హైదరాబాద్, మే 19 : పర్యావరణాన్ని కాపాడేలా భవన నిర్మాణాలు చేపట్టి తెలంగాణలో జీవన విధానం మార్చాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సూచించారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా 50 శాతం నీరు, 40 శాతం విద్యుత్ ఆదా చేసే హరిత నిర్మాణాలకు సర్కారు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో నిర్వహించిన గ్రీన్ ప్రాపర్టీ షో ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగించారు. సగటు మనిషి కొనుగోలు చేసేలా హరిత నిర్మాణాలు ఉండాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులకు హైదరాబాద్ స్వర్గధామం లాంటిదని అభివర్ణించారు. ఇక్కడ అనుకూల వాతావరణం, నీటి వసతి, నిరంతర విద్యుత్ సరఫరా, కావలసినంత భూమి, శాంతిభద్రతలు, ఫ్రెండ్లీ గవర్నమెంట్ ఉన్నాయన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) నిర్మాణం పూర్తయితే తెలంగాణ కొత్త రూపుదిద్దుకుంటుందన్నారు. జిల్లాలను, అక్కడి ఉత్పత్తులను హైదరాబాద్‌కు అనుసంధానం చేయడంలో ఆర్‌ఆర్‌ఆర్ తోడ్పడుతుందన్నారు. ఆర్‌ఆర్‌ఆర్, ఓఆర్‌ఆర్ మధ్య పారిశ్రామిక క్లస్టర్లు నిర్మిస్తామన్నారు.

## కండిషన్స్ అప్లై

ధాన్యం కొనుగోళ్లు, అకాల వర్షాలు, వానాకాలం పంటల ప్రణాళిక, జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల వంటివాటిపై మంత్రివర్గం చర్చించనున్నట్లు సమాచారం. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి రైతు రుణ మాఫీపై చాలా పట్టుదలగా ఉన్నారు. ఆగస్టు 15లోగా మాఫీ చేసి తీరుతామని పదేపదే చెప్పారు. ముందుగా అనుకున్న ప్రకారం.. క్యాబినెట్‌లో ఇదే కీలక అంశం అయ్యేది. కానీ, సీఈసీ షరతుతో చర్చకు అవకాశం లేదు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడి, కోడ్ తొలగిపోయే నేపథ్యంలో జూన్ 4 తర్వాతనే చర్చించే వీలుంది. కాగా, రాజకీయంగా.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు అవకాశాలపై మంత్రివర్గంలో సమీక్ష జరిగే అవకాశం ఉన్నట్లు తెలిసింది.



## ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

### ::: మంత్రి పొంగులేటి

ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హామినిచ్చారు. ఆదివారం పాలేరు నియోజకవర్గ కేంద్రంలో ప్రజల వద్దకే మంత్రి పొంగులేటి కార్యక్రమం నిర్వహించారు. నియంతృత్వ పాలన నుంచి మార్పు కావాలనే ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు త్వరలోనే అర్హులు అందరికీ కొత్త రేషన్ కార్డులు, పెంచిన పెన్షన్లు అందిస్తామని భరోసా ఇచ్చారు. గ్రామాల్లో ఉన్న పాఠశాల, రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరలోనే పూర్తి చేపిస్తామన్నారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని, ఎన్నికల కోడ్ అయిపోగానే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మొదలవుతాయన్నారు. ప్రజలు అడిగిన సమస్యలే కాకుండా అడగని సమస్యలు కూడా పరిష్కరిస్తాని, బాధ్యత తనదని అన్నారు. భవిష్యత్‌లో ఏ సమస్య వచ్చినా ఇందిరమ్మ కమిటీ ద్వారా తనకు తెలియచేయాలని, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మీ పెద్ద కొడుకుగా పనిచేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.




## తెలంగాణలో సోమవారం నుంచి టెట్ పరీక్షలు

### అన్ని ఏర్పాట్లు పూర్తి

తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. తెలంగాణ వ్యాప్తంగా 80 పరీక్ష కేంద్రాల్లో టెట్ నిర్వహించనున్నారు. టెట్ పరీక్షలు సోమవారం (మే 20) నుంచి జూన్ 2వ తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు ఒక సెషన్... మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు రెండో సెషన్ నిర్వహించనున్నారు. ఈ మేరకు టెట్ కన్వీనర్ వెల్లడించారు. టెట్ కు ఈసారి మొత్తం 2.86 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. పేపర్-1కి 99,958 మంది దరఖాస్తు చేసుకోగా, పేపర్-2కి 1,86,428 మంది దరఖాస్తు చేసుకున్నారు. తొలిసారిగా టెట్ పరీక్షలను కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహిస్తున్నారు. టెట్ కు హాజరయ్యే అభ్యర్థులకు బయోమెట్రిక్ విధానం అమలు చేయనున్నారు. పరీక్ష ప్రారంభమయ్యే నిర్ణీత సమయం కంటే 15 నిమిషాల ముందే పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేస్తారు. అందుకే అభ్యర్థులు ముందుగానే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలి.


# ఈ లోకేశ్ మాట్లాడితే 'పాపాల పెద్దిరెడ్డి' అంటాడు: మంత్రి పెద్దిరెడ్డి



ఏపీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి టీడీపీ నేతలపై విరుచుకుపడ్డారు. పెద్దిరెడ్డి కంపెనీకి చెందిన వాహనాలను విదేశాలకు పంపించేస్తున్నారని, సీఎం జగన్ విదేశాలకు చెక్కేశాడని టీడీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యల పట్ల ఆయన మండిపడ్డారు. టీడీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, లేకపోతే తాము కూడా వీధుల్లోకి వచ్చి మాట్లాడాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పై ధ్వజమెత్తారు. ఈ లోకేశ్ మాట్లాడితే చాలు 'పాపాల పెద్దిరెడ్డి' అంటుంటాడని ఆరోపించారు. మీ నాన్నే పాపాల చంద్రబాబు... ఎంతోమందిని చంపించేశాడు.... వంగవీటి రంగా నుంచి పింగళి దశరథ వరకు అందరూ ఆయన బాధితులే... వారందరూ చనిపోయారు అని పెద్దిరెడ్డి పేర్కొన్నారు. అలాంటప్పుడు మీ నాన్నను పాపాల చంద్రబాబు అని పిలుచుకోవాలే తప్ప, నన్ను మాట్లాడినందువల్ల నీకు వచ్చేదేం లేదు అని స్పష్టం చేశారు. "నేను పాపాల పెద్దిరెడ్డినా, మంచి పెద్దిరెడ్డినా అనేది రాష్ట్రంలో కానీ, జిల్లాలో కానీ అందరికీ తెలుసు. రాజకీయ విలువలను దెబ్బతీసే విధంగా మీరు ఇలా దుర్భాషలాడడం తగదు. రాజకీయాల్లో ఉండే వారందరూ ఇలాగే ఉంటారని ప్రజలు అనుకునేలా మీ ప్రవర్తన ఉంది. మీరు ఇదే విధంగా మాట్లాడితే మేం ఇంతకంటే ఎక్కువగా మాట్లాడగలం" అని పెద్దిరెడ్డి హెచ్చరించారు.

# కాంగ్రెస్, దాని మిత్రపక్షాల సీఎంలకు ఇదే నా సవాల్: ప్రధాని మోదీ

## ఉత్తరాది రాష్ట్రాల్లో మోదీ ఎన్నికల ప్రచారం



ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీపై విమర్శనాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ యువరాజు రాహుల్ గాంధీ వాడే భాష మావోయిస్టుల భాషలా ఉందని అన్నారు. దేశంలో కాంగ్రెస్, వారి మిత్ర పక్షాలు పాలిస్తున్న చోట పెట్టుబడులు రావడంలేదని విమర్శించారు. "కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎక్కడ ప్రభుత్వాలు ఏర్పాటు చేసినా కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ వంటి రాష్ట్రాల్లోని సీఎంలకు ఈ సందర్భంగా సవాల్ విసురుతున్నా... మీ రాష్ట్రాలకు పెట్టుబడులు వస్తున్నాయా? ఇది నా రాజకీయ ప్రకటన కాదు... ఇది నా ఎన్నికల ప్రకటన కాదు... ఇదే విషయాన్ని ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులను తటస్థ మీడియా కూడా నిలదీయాలి" అని మోదీ పేర్కొన్నారు. జూన్ 4 తర్వాత బీజేపీ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అవినీతిపరులు జీవితాంతం జైలులోనే గడపాల్సి ఉంటుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ, జేఎంఎంకు అభివృద్ధి గురించి ఏమీ తెలియదని అన్నారు. "వారి యువరాజు రాహుల్ పరిశ్రమలను, వ్యాపారవేత్తలను, పెట్టుబడులను వ్యతిరేకిస్తూనే ఉన్నారు. ఇలా చేస్తే ఏ వ్యాపారవేత్త వెళ్లి కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు పాలిస్తున్న రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడతాడు? ఆ రాష్ట్రాల యువత భవిష్యత్ ఏమవుతుంది? నా వద్దకు వచ్చే పెట్టుబడిదారులందరూ తాము ఆ రాష్ట్రాలకు వెళ్లబోమని చెబుతున్నారు. ఎందుకంటే తమకు వ్యతిరేకంగా ఉన్న భావజాలంతో ఆ ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని, తమను దూషిస్తారని వారు నాతో చెప్పారు. యువరాజే అలాంటి ఆలోచనలతో ఉంటే మిత్రపక్షాలు కూడా అదే తరహా ఆలోచనలతో ఉంటాయని పెట్టుబడిదారులు అనుకుంటారు" అంటూ మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు పాలిస్తున్న రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఒకటికి 50 సార్లు ఆలోచించే పరిస్థితి నెలకొందని అన్నారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మే 19 : భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్టు) ఇబ్రహీంపట్నం మండలం కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నంలో ఘనంగా నిర్వహించటం జరిగింది. పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి.సామేల్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య తన జీవితం మొత్తం పేద ప్రజల కోసం,సమాజ సేవకే అంకితం చేశారు. చిన్నతనంలోనే దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ ప్రాంతంలో నాటి నైజాం నిరంకుశ పాలనకు, దొరలు, భూస్వాముల ఆగడాలకు, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి సారథ్యం వహించి మట్టి మనుషులను మహోన్నతులుగా తీర్చిదిద్ది దొరలు, భూస్వాములను తరిమికొట్టి,నైజాం పాలనను అంతమొందించిన పోరాట యోధుడు సుందరయ్య అని అన్నారు. చిన్నతనంలోనే కుల వివక్షను గట్టిగా వ్యతిరేకించి దళితులతో సహపంక్తి భోజనాలు చేశారు. వ్యవసాయ కూలీలుకు మొట్టమొదటి సారిగా కూలీ సంఘం పెట్టి కూలీల పక్షాన పోరాడారు. తమకు పిల్లలు పుడితే సమాజ సేవ చేయడానికి ఆటంకంగా ఉంటుందేమోనని పిల్లలను కనకుండా ఉన్న త్యగమూర్తులు సుందరయ్య దంపతులు. సుందరయ్య జీవితం ఆద్యంతం ఆదర్శనీయం, ఆయన యొక్క ఆచరణ ఓపోరాట దివిటీ. కులతత్వం, మతతత్వంతో అవినీతిమయమైన విద్వేష రాజకీయాలను తిప్పికొడుతూ, సామరస్య జీవనాన్ని కాపాడుకోవడమే సుందరయ్య కి మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈకార్యక్రమంలో



సీపీఎం మండల కార్యదర్శి సీహెచ్ జంగయ్య, మున్సిపల్ కార్యదర్శి సీహెచ్ ఎల్లేష్, మండల కమిటీ సభ్యులు డి.గణేష్, టి.నర్సింహ్మా, పి.జగన్, సీహెచ్.బుగ్గరాములు, ఎం.లింగస్వామి, ఎ.వెంకటేష్, సీహెచ్.ముసిలయ్య, ఎం.ఆనంద్, పి.విఘ్నేష్, బి.రవి,బి.యాదగిరి, నాయకులు నర్సింహ్మా, యాదగిరి, అయిలయ్య, శ్రీకాంత్,సీనియర్ నాయకుడు రచయిత బండి సత్తన్న, ప్రజానాట్యమండలి నాయకులు రాజశేఖర్,ధనేశ్వర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరంకి విశేష స్పందన

## జై భారత్ నేషనల్ పార్టీ నార్త్ అభ్యర్థి వీ వీ లక్ష్మీనారాయణ



విశాఖపట్నం వార్త మిర్రర్ : తమ పార్టీ గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో కృషిచేసిన కార్యకర్తలు, అభిమానులు, స్థానికుల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టు జై భారత్ నేషనల్ పార్టీవ్యవస్థాపకులు, నార్త్ అభ్యర్థి వీ వీ లక్ష్మీనారాయణ తెలిపారు. నెలకు పైగా ఎన్నికల ప్రచారం లో కార్యకర్తలు కష్ట పడ్డారు. సీతమ్మదార ఏ ఎస్ ఆర్ నగర్ లోని పార్టీ ఉత్తర నియోజక వర్గం కార్యాలయంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఉక్కు నగరంలోని మాధవ్ బాగ్ ఆస్పత్రి సహకారంతో వైద్య శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. ఆరోగ్యమే ఆస్తి అని దానిని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. దేశీయ వైద్య విధానం, ఆయుర్వేదం ఇంకా ప్రాచుర్యంలోకి రావాలన్నారు. ప్రతి ఒక్కరికి వ్యాయామం, డైట్ అవసరం అన్నారు. చిన్న వయసులోనే మధుమేహం ప్రబలడం విచారకరమని ఈ సి జీ, షుగర్ తదితర పరీక్షలను ఉచితంగా చేస్తున్నమన్నారు. ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఘు రామ్ చక్రవర్తి మాట్లాడుతూ, ఆయుర్వేదం వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యం అందిస్తున్నామన్నారు. గత 20 ఏళు ్లగా ముంబాయిలో ఆస్పత్రి ద్వారా సేవలు అందిస్తున్నామని తెలిపారు. అలాగే అత్యవసర సేవలు కూడా అందిస్తున్నామని వెల్లడించారు. రోగులకు యోగ, వ్యాయామం, పంచ కర్మ ద్వారా వైద్యం అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జై భారత్ నేషనల్ పార్టీ నాయకులు అన్నపూర్ణ, మాధవి లత, శ్రీనివాస రావు, సాయి కుమార్, కృష్ణా రావు, భాష , మాధవ్ బాగ్ ఆస్పత్రి డాక్టర్ ఝాన్సీ, ఏ ఓ నానాజీ, పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వీరోచిత పోరాటాలు వీరుడు సుందరయ్య



విశాఖపట్నం వార్త మిర్రర్ పాతాళానికి తొక్కినా తిరిగి ఆకాశానికి ఎగరగలిగిన శక్తి కమ్యూనిజానికుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని పురస్కరించుకొని విశాఖపట్నంలోని అల్లూరి విజ్ఞాన్ కేంద్రంలో స్మారకోపన్యాసం నిర్వహించారు. ‘ మతోన్మాదం-రాజ్యాంగం-ప్రస్తుత సవాళ్లు ‘ అనే అంశంపై నేతలు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రసంగిస్తూ మార్క్స్ కమ్యూనిస్టు ప్రణాళికను రాసినప్పుడు కమ్యూనిజానికి భూతం ఆవరించిందంటూ అమెరికా వ్యంగ్యాస్త్రాలు రాసింది కానీ వాస్తవానికి అమెరికానే ఈరోజు భయం అనే భూతం ఆవరించిందన్నారు. ఆసియా ఖండాలపై చైనా పలుకుబడిని దెబ్బతీసి అమెరికా తన ఆధిపత్యాన్ని పెంచుకోవాలని చూస్తుందని, దీనికి కారణం కమ్యూనిజం ఎక్కడ వస్తుందోనన్న భయం.. అని అన్నారు. ప్రస్తుత భారతదేశంలో ప్రధాని మోడి ఎక్కడైనా చైనాను తిట్టకుండా ఉండటం లేదని అన్నారు. ఈరోజు భారతదేశంలో విదేశీ వ్యాపారంలో ప్రధానంగా ఉన్నది చైనానే అన్నారు. చైనాతో వ్యాపారం లాభాలు వారికి కావాలి కానీ చైనా కమ్యూనిజం వారికొద్దని ఇదే నేటి పెట్టుబడిదారీ విధానం అని చెప్పారు. కమ్యూనిజం తొక్కితే అణిగిపోయేది కాదని, ఎంత తొక్కేస్తే అంతకు మించి బలంగా పైకి ఎదుగుతుందని గత 30 సంవత్సరాల చరిత్ర నిరూపించిందన్నారు. 1985లో సుందరయ్య చనిపోయే నాటికి నూతన ఆర్థికవిధానాలు ప్రారంభం కాలేదన్నారు. దానికిముందు 1920-29 మధ్య కమ్యూనిజాన్ని బలంగా తొక్కేయాలని చూసినప్పుడు వీరోచిత పోరాటాలు సుందరయ్య చేశారని గుర్తు చేశారు. బ్రిటీష్‌వారు పూర్తిగా భారతదేశంలో కమ్యూనిజాన్ని రానీయకుండా అణచివేసేందుకు గట్టి చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. 3 ప్రధాన కేసులను పెట్టి దేశంలో ఎవరైతే కమ్యూనిస్టు అనే పేరును ఉచ్ఛరిస్తారో వారందరిపై ఆ కేసులు పెట్టారని తెలిపారు. అయితే అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజం ఉధృతంగా బలంగా ముందుకొచ్చిందన్నారు. భారతదేశంలో కమ్యూనిజాన్ని అడుగు కూడా పెట్టనీయకూడదని అనుకున్న బ్రిటీష్ వారివల్లే సాధ్యంకాలేదని, అలాంటిది కమ్యూనిజాన్ని నిరోధించాలనుకోవడం మోడి తరం కాదని శ్రీనివాసరావు స్పష్టం చేశారు. భారతదేశంలో బిజెపి ప్రభుత్వం గత పదేళ్ళలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య ఘర్షణలు సృష్టించిం దన్నారు. రాజ్యాంగ హక్కులను తుంగలో తొక్కి భారతదేశంలో ఆర్.ఎస్.ఎస్ భావజాలాన్ని వ్యాపింపచేయాలన్న కుట్రలను అడుగడుగునా లౌకిక, ప్రజాతంత్ర వాదులు అడ్డుకుంటునే ఉన్నారన్నారు. దేశంలో ప్రజాస్వామ్యానికి ఏర్పడి ప్రమాదాన్ని ఈ పదేళ్ళలో ప్రజలు చూసినందువల్లే ప్రతి చర్యను ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. మతోన్మాదుల నుండి, పెట్టుబడిదారుల నుండి ఈ దేశాన్ని రక్షించుకోవడానికి కమ్యూనిస్టులు, లౌకిక, ప్రజాస్వామ్యవాదుల బలం పుంజుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ సెమినార్‌లో అల్లూరి విజ్ఞాన కేంద్రం ట్రస్టీ కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు అధ్యక్షత వహించగా, ఉత్తరాంధ్ర అభివృద్ధివేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ, ట్రస్టీ సభ్యులు రెడ్డి వెంకటరావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, బి.ఈశ్వరమ్మ, బి.జగన్‌లు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గృహిణి మృతి ...

### మరో ఇంట్లో షాక్ సర్క్యూట్ తో విలువైన వస్తువులు కాలిబూడిద





సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 19....బోర్ మోటర్ కు ఉన్న విద్యుత్ వైరు తాకడంతో ఓ నవ వదువు షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన లాలాగూడ ఆర్యనగర్ బస్తీలో జరిగింది. లాలాగూడ ఎస్సై షాహిన్ కథనం ప్రకారం. స్థానికంగా ఉండే మౌనిక(26)కు గత నెల 24న రమేష్ అనే వ్యక్తితో వివాహం జరిగింది. ఇదిలా ఉండగా మౌనిక శనివారం తన తల్లి గారి ఇంటికి వచ్చింది. ఆదివారం ఉదయం ఆమె బాత్ రూమ్ లో స్నానం చేస్తుండగా అందులో ఉన్న బోర్ మోటర్ విద్యుత్ వైరుకు విద్యుత్ షాక్ ఏర్పడింది. దీంతో ఆమెకు షాక్ తగిలి కిందపడిపోయింది. అరుపులు కేకలు పెట్టడంతో కుటుంబ సభ్యులు ఆమె వద్దకు చేరుకున్నారు. వెంటనే 108కు ఫోన్ చేయడంతో ఆమె అప్పటికే మృతి చెందిందని 108 సిబ్బంది వెల్లడించారు. దీంతో మృత దేహాన్ని గాంధీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ... మరో ఘటనలో స్థానింగా ఉండే ఆర్యనగర్ (బూడిదిగడ్డ)కు చెందిన కృష్ణ, వై. సుభాషిని దంపతుల ఇంట్లో కూడా విద్యుత్ హెచ్చుతగ్గుల వల్ల విద్యుత్ షాక్ సంభవించింది. దీంతో కూతురి వివాహం కోసం దాచుకున్న రూ. లక్ష నగదు, ఇతర వస్తువులు, వంట సామాగ్రి, ఫర్నిచర్, టీవీ కాలి బూడిదయ్యాయి. దీంతో బాదితులు లబోదిబోమని మొత్తుకున్నారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## దేవరకొండలో వరుస దొంగతనాలు

### భయాందోళనకు గురవుతున్న పట్టణ ప్రజలు




దేవరకొండ మే 19 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. శనివారం నాడు వాసవి కాలనీ జరిగిన ఘటన మరవక మునుపే పట్టణంలోని హనుమాన్ నగర్ లో శనివారం రాత్రి పూటల శ్రీనివాస్ నివాసంలో దొంగలు పడి తాళాలు పలకట్టి పగలగొట్టి బీరువా లో ఉన్న చిన్నపిల్లల పుట్టిన రోజు వంపులు రింగులు బంగారు వస్తువులు సుమారు తులం తో పాటు నగదు 10,000/-రూపాయల లోపు నగదును దొంగలించారని ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వరుస దొంగతనాలతో దేవరకొండ పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.



## ఆరెకంటి ఆరాధ్య పుట్టిన రోజు వేడుకల్లో కంకణాల వెంకట్ రెడ్డి

చింతపల్లి, వార్త మిర్రర్ మే 19 : చింతపల్లి మండలం వింజమూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు ఆరెకంటి మురళి మనీషా కుమార్తె ఆరాధ్య మొదటి పుట్టిన రోజు వేడుకకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై చిరంజీవి చిన్నారిని ఆశీర్వదించారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి దండేటికార్ ప్రసాద్,చాట మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



## లారీ ప్రమాదంలో ఉపాధ్యాయుడు దుర్మరణం

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మే 19: బైక్ పై వెళ్తున్న ఉపాధ్యాయుడుని లారీ ఢీ కొట్టిగా మృతి చెందిన సంఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం 10:00 గంటలకు బట్టు శ్రీరాములు తండ్రి మల్లయ్య, 40. యాచారం మండలం, ఇంజాపూర్ ప్రభుత్వ పాఠశాల నల్లవెల్లి గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయు డుగా పనిచేస్తున్నాడు. తన బైక్ AP 29 BK 6339 పై నల్లవెల్లి గ్రామం నుండి ఖుదాబాక్స్ పల్లికి బయలుదేరగా రంగాపూర్ చౌరస్తా దగ్గరకు చేరుకోగానే ఇంతలో లారీ డ్రైవర్ తన వాహనాన్ని అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడుపుతూ ఎదురుగా వస్తున్న శ్రీరాములు బైకును ఢీకొట్టగా శ్రీరాములు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి నాయక్ తెలిపారు.



## నూనె కృష్ణయ్య మృతి బాధాకరం

దేవరకొండ మే 19 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం తూర్పుపల్లి గ్రామానికీ చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నూనె కృష్ణయ్య మృతి బాధాకరం మాజీ %ూాజు% చైర్మన్ నాగవరంప్రభాకర్ రావు, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ లు అన్నారు.ఆదివారం తూర్పుపల్లి గ్రామంలో కృష్ణయ్య మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించి కృష్ణయ్య కుటుంబానికి తూర్పుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ రూ.15వేయిల ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కృష్ణయ్య మృతి పార్టీకి లోటు అని వారు అన్నారు.కృష్ణయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి జెల్ల రజిత రేణు గౌడ్, జనార్దన్ రావు, నూతనగంటి గోపాల్, బొడ్డుపల్లి అంతయ్య, రామేశ్వరరావు,యూత్ అంజి,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## బుగ్గ తండాలో బాలుడును తీవ్రంగా కరిచిన కుక్క

### తీవ్ర గాయాల పాలైన బాలుడు



నేరేడుగోమ్ము మే 19 వార్త మిర్రర్ : నేరేడుగోమ్ము మండలంలోని బుగ్గ తండా గ్రామానికి చెందిన వాంకునావత్ కుమార్ శిల్పల దంపతుల బాబు ఇంటి వద్ద నిద్రిస్తుండగా కుక్క ఒకసారిగా బాలుడి పై పడి తీవ్రంగా గాయపరిచింది.పక్కనే పని చేసుకుంటూ ఉంటున్న తల్లి కేకలు వేయడంతో కుక్క అటు నుంచి వెళ్ళిపోయిందని తెలిపారు. తీవ్ర గాయాలతో రక్తస్రావం కావడంతో వెంటనే దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షలు నిర్వహించి హైదరాబాదులోని నల్లకుంట కోరేంటిక్ ఆసుపత్రికి తరలించాలని కోరారు.



## యూపీ వాసి ఖాతాలో 9,900 కోట్లు జమ!

లక్నో, మే 19: యూపీలోని బాదోహి వాసి భానుప్రకాశ్ తన బ్యాంక్ ఖాతాను చూసి తన కళ్లను తానే నమ్మలేకపోయాడు. లక్ష, రెండు లక్షలు కాదు ఏకంగా 9,900 కోట్ల రూపాయలు తన ఖాతాలో జమవ్వడం చూసి షాక్ తిన్నాడు. వెంటనే తన ఖాతా ఉన్న బరోడా యూపీ బ్యాంక్‌కు వెళ్లి అధికారులకు ఈ విషయాన్ని తెలిపాడు. వారు కూడా అతని ఖాతాను పరిశీలించగా రూ.99, 99,94,95,999.99 నిల్వ ఉండటాన్ని గుర్తించారు. సాంకేతిక కారణాల వల్ల ఆ మొత్తం అతని ఖాతాలో పడినట్టు గుర్తించి ముందు జాగ్రత్తగా అతని ఖాతాను స్తంభింప చేసి తప్పును సవరించారు. వాస్తవానికి భానుప్రకాశ్‌ది కిసాన్ క్రెడిట్ కార్డ్ (కేసీసీ) లోన్ అకౌంట్ అని, కానీ కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా అతని ఖాతా నాన్ పెర్‌ఫార్మింగ్ అసెట్ (ఎన్‌పీఏ)గా మారిపోయిందని, దానిని సవరించామని బ్యాంక్ అధికారులు తెలిపారు. సకాలంలో దీని గురించి తమకు తెలియజేసిన ఖాతాదారుడు భానుప్రకాశ్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# రెండు యూనివర్సిటీలకు మాదిగ ప్రొఫెసర్లను వీసీలుగా నియమించాలి

## ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ




సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 19 ...తెలంగాణ రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకు వైస్ చాన్సలర్లను నియమించడం కోసం ప్రభుత్వం సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేసిన సందర్భంగా తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్లను రెండు యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లుగా నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి ని ఎంఎస్ఎఫ్ గా కోరుతున్నామని ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, ఓ యు అధ్యక్షులు మందరాజు మాదిగ విజ్ఞప్తి చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజి ప్రాంగణంలో ఎంఎస్ఎఫ్ ముఖ్యుల సమావేశం ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ మాట్లాడుతూ 107 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మకమైన ఓయూ కు గత సమైక్యాంధ్ర పాలకుల నుండి మొదలుకొని స్వరాష్ట్రమైన ప్రత్యేక తెలంగాణలో కేసీఆర్ పరిపాలనలో కూడా మాదిగలపై వివక్ష చూపి వీసీలుగా నియమించలేదన్నారు. జేఎన్టీయూ లో కూడా ఇప్పటివరకు ఒక్క దళితుడిని నియమించ లేదన్నారు.మాదిగ ప్రొఫెసర్లను తెలంగాణలోని ప్రధాన యూనివర్సిటీలైన ఓయూ, జేఎన్టీయు లోవైస్ ఛాన్సలర్ గా నియమించాలని ముఖ్యమంత్రి ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఉన్నత విద్యా మండలిలో మాదిగలకు కనీసం ప్రాతినిధ్యం కల్పించకపోవడం బాధాకరమన్నారు.. ప్రభుత్వం వెంటనే తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ గా మాదిగలను నియమించాలని వారు కోరారు.మాది ప్రజా పాలన అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గత పాలకుల వలె వివక్ష చూపకుండా, అణచివేసే ధోరణితో కాకుండా మాదిగలకు పాలనాపరమైన అడ్మినిస్ట్రేటివ్ నియామకాల్లో సముచితస్థానం కల్పించి సామాజిక న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ, గుండాల రవితేజ మాదిగ,బొల్లికొండ వేణు మాదిగ, కోల హరీష్ మాదిగ,సంతోష,రవి,ప్రదీప్,రమేష్ మాదిగ,నవీన్ మాదిగ,రామకృష్ణ మాదిగ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి , భారీ బైక్ ర్యాలీ






మిర్యాలగూడ ,మే :- (వార్త మిర్రర్) : పేదల కోసం నిరంతరం పోరాడిన యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను సాధించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం సుందరయ్య 39 వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో సిపిఎం కార్యాలయం నుండి రాజీవ్ చౌక్ మీదుగా ఈదులగూడెం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈదులగూడెం వద్ద ఉన్న సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనిక కుటుంబంలో పుట్టినప్పటికీ పీడిత ప్రజల కోసం నిరంతరం పోరాడారని, దున్నే వాడికి భూమి ఇవ్వాలని అనేక ఉద్యమాలు జరిపారని చెప్పారు. ఆయన చేసిన పోరాటాలు ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచాయని తెలిపారు. ఆయన చూపిన మార్గాన్ని నేటి కార్యకర్తలు నడుచుకోవాలని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు జగదీష్ చంద్ర, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి,భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, పరశురాములు, శశిధర్ రెడ్డి, వరలక్ష్మి, తిరుపతి రామ్మూర్తి, ఎండి అంజద్, ఆయూబ్, సీతారాములు,, వినోద్ నాయక్, సత్యనారాయణ రావు,రొంది శ్రీనివాస్, సైదులు,అరుణ, పులమ్మా తదితరులు పాల్గొన్నారు.

# బాక్సింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి





మందమర్రి మే 19బీ వార్త మిర్రర్ ప్రతినిధి : పట్టణంలోని గ్రేస్ లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాలలో వారియర్స్ బాక్సింగ్ అకాడమీ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న బాక్సింగ్ క్రీడ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు సూచించారు. ఆదివారం శిబిరం ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జిల్లాలో బాక్సింగ్ క్రీడకు రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని, పట్టణంలో బాక్సింగ్ శిక్షణను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపి, జాతీయ, రాష్ట్ర స్థాయిలో జిల్లాకు, పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. పట్టణ పరిసర ప్రాంత క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ వారికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. బాక్సింగ్ క్రీడా సెల్ఫ్ డిఫెన్స్ కు ఉపయోగపడుతుందని, కష్టపడితే జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందని తెలిపారు. క్రీడాకారులు క్రీడలు చక్కటి వాతావరణంలో నేర్చుకోవాలని సూచించారు. జిల్లా బాక్సింగ్ అసోసియేషన్, వారియర్స్ బాక్సింగ్ అకాడమీల సంయుక్త నిర్వహణలో శ్రీకాంత్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి మండలానికి బాక్సింగ్ క్యాంప్ ఏర్పాటు చేసి, బాక్సింగ్ క్రీడా అనేది ప్రతి గ్రామానికి చేరే విధంగా తయారు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు లభిస్తే, మంచి ఫలితాలు తీసుకొచ్చి, రాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరు తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నిట్టూరి మైసూర్, అధ్యక్షులు పాదం రవీందర్, కార్యదర్శి బోయిని రాజ్ కుమార్, కోచ్ జగత్ సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, గుడ్ల రమేష్, ఎర్ర రాజు, మూదారపు శేఖర్, సునార్కర్ రాంబాబు, సంగి సంతోష్, పాషా, రాజేష్, అఖిల్, నిశాంత్, కిట్టు, అన్సర్, సాయి, శ్రావణ్ లు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీనివాస కళ్యాణం







మందమర్రి మే 19: వార్త మిర్రర్ ప్రతినిధి : పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాలు భాగంగా ఆదివారం ఆలయంలో పద్మావతి శ్రీ శ్రీనివాసుల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా, వేద పండితుల మంత్రోచ్ఛారణతో, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి ఏరియా జిఎం అయితు మనోహర్, ఆయన సతీమణి సవిత దంపతులు హాజరై, కళ్యాణ మహోత్సవంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా యజ్ఞాచార్య గోవర్ధనగిరి అనంత ఆచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనాలతో బ్రహ్మోత్సవాలు మే 23 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కళ్యాణ మహోత్సవంలో భాగంగా శనివారం పట్టణంలోని ఎల్లందు క్లబ్ బంగ్లాస్ ఏరియా లోని సింగరేణి ఏరియా జిఎం దంపతులు అయితు సవితా- మనోహర్ ల నివాసం నుండి ఎదుర్కోలు కార్యక్రమం వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. పట్టణ ప్రజలు, భక్తులు స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### విద్య బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 19 : సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని బేగంపేట్ గ్రామ జెడ్పీఎస్ హైస్కూల్ 1998బి 99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకను వైభవంగా జరుపుకున్నారు. ఆదివారం బెజ్జంకి మండలంలోని బేగంపేట్ స్కూల్ లో 1988-99 పదో తరగతి బ్యాచ్ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులందరూ కుటుంబ సమేతంగా హాజరై వేడుక జరుపుకున్నారు. చదువుకున్న రోజుల్లో జరిగిన అనుభవాలను ఒకరి కొకరు గుర్తుకు చేసుకున్నారు.చిన్న నాటి మిత్రులందరూ ఒకే చోట కలుసుకుని చిన్ననాటి అనుభవాలను గుర్తుచేసుకున్నారు. విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంతరెడ్డీ, శ్రీనివాసాచారి,దేవేందర్, పండు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణిలో విజిలెన్స్ ఆగడాలను అరికట్టాలి

మందమర్రి మే 19: వార్త మిర్రర్ ప్రతినిధి : సింగరేణిలో విజిలెన్స్ విచారణ పేరుతో అధికారులను, కార్మికులను వేధింపులు గురి చేస్తే సహించేది లేదని, విజిలెన్స్ ఆగడాలను అరికట్టాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి, శైలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు.ఆదివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జైపూర్ లోని ఎస్టిపిపి లో విజిలెన్స్ వేధింపులు భరించలేక అధికారి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కానీ, కార్మికులు కానీ విజిలెన్స్ అధికారులు విచారణ పేరుతో వేధింపులకు గురి చేయడం, రహస్య ప్రదేశాలలో విచారణ పేరుతో వారిని అవమానపరిచేలా వ్యవహరించడం సరైనది కాదన్నారు. సామాన్య అధికారులను, కార్మికులను ఇబ్బందులకు, వేదింపులకు గురి చేసే విజిలెన్స్ అధికారులకీ, సిబ్బందికి సింగరేణిలో జరుగుతున్న వేల కోట్ల రూపాయల పెద్దపెద్ద కుంభకోణాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అదేవిధంగా ఏరియాలోని కార్మిక కాలనీలలో అంతర్గత బీటీ రోడ్లు వేయడంలో సింగరేణి ఏరియా యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. ఏరియాలోని అంతర్గత బీటీ రోడ్లు కంకర తేలి, నడవడానికి వాహనాలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా ఉన్నదని తెలిపారు. వెంటనే రోడ్లను తిరిగి మరమ్మతులు చేసి, కొత్త రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు. గత రెండు, మూడు నెలల క్రితం ఏరియాలోని 3వ జోన్ లో రోడ్లు వేయడం జరిగిందని, మిగిలిన 1,2 జోన్లలో ఇంతవరకు రోడ్లు పనులు మొదలుపెట్టలేదన్నారు. వర్షాకాలం దగ్గర పడుతున్నందున వర్షాలు పడితే రోడ్ల పనులు నిర్వహించరాదని, సింగరేణి యాజమాన్యం, సివిల్ అధికారులు వెంటనే స్పందించి, అంతర్గత బిటి రోడ్లు వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధురాలి మృతి



మందమర్రి మే 19: వార్త మిర్రర్ ప్రతినిధి : పట్టణంలోని యాపల్ జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని కురుమ రాధమ్మ(60) వృద్ధురాలు మృతి చెందింది. పట్టణ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలాల కు చెందిన కురుమ రాధమ్మ తన అల్లుడి దశదిన కర్మ కోసం శనివారం పట్టణానికి రాగా, స్థానిక ఇల్లందు క్లబ్ బస్సు స్టాప్ లో బస్సు దిగి, రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈ మేర కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 19 : రాయికల్ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మ్యాడారపు అనిల్ కుమార్(22)అనే యువకుడు కడెం వెళ్లి వస్తుండగా ప్రమాద వశాత్తు ప్రాణాలు కోల్పోయాడు. అనిల్ కి భార్య 7 నెలల కూతురు ఉన్నారు.వీరి కుటుంబం అనిల్ సంపాదన మీద ఆధారపడి జీవించేవారు.విధి ఆడిన నాటకంలో అనిల్ ప్రాణాలు కోల్పోవడంతో వీరి కుటుంబ జీవనం ఇబ్బంది కరంగా మారింది.ఉండటానికి ఇల్లు కూడా లేదు. అద్దె ఇంట్లో ఉంటూ జీవిస్తున్నారు.విషయం తెలుసుకున్న భూపతిపూర్ గ్రామానికి చెందిన కచేరి కాడ ముచ్చట్లు అనే గ్రూప్ సభ్యులు చలించి మృతుని కుటుంబానికి 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.వీరు మాట్లాడుతూ ఇది చాలా బాధాకరం అని వాహనాలు నడిపే వారు జాగ్రత్తగా నడపాలని, హెల్మెట్ ధరించాలని,మద్యం సేవించి వాహనాలు నడుపకూడదు అని అన్నారు.ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ వారు,దాతలు ఎవరైనా స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని మా గ్రూప్ తరుపున ముందు ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేపడతామని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# చేవెళ్ల నియోజకవర్గ త్రిముఖ పోరులో గెలుపు ఎవరిది..!







చేవెళ్ల: మే 19: (వార్త మిర్రర్): చేవెళ్ల నియోజకవర్గ త్రిముఖ పోరులో గెలుపు ఎవరిది..! పెరిగిన పోలింగ్ శాతం ఎవరికి లాభం..పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి అందరి దృష్టి ఆ నియోజకవర్గంపైనే ఉంది. అక్కడ టికెట్ ఎవరికి ఇస్తారు.. బరిలో ఎవరు నిలుస్తారు.. ఇలా చాలా చర్చ జరిగింది. పోలింగ్ ముగిసింది.. ఇక ఇప్పుడు ఆ పార్లమెంట్ స్థానంలో ఏ పార్టీ జెండా ఎగరేస్తుంది? ఏ అభ్యర్థి గెలిచే అవకాశం ఉంది? ఇలా కొత్త చర్చ జరుగుతోంది. ఎంపీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి ఎంతోమందిని ఆకర్షించిన చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో తాజాగా ఇప్పుడు గెలిచేది ఎవరు అనే దానిపై జోరుగా చర్చ సాగుతోంది. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి అందరి దృష్టి ఆ నియోజకవర్గం పైనే ఉంది. అక్కడ టికెట్ ఎవరికి ఇస్తారు.. బరిలో ఎవరు నిలుస్తారు.. ఇలా చాలా చర్చ జరిగింది. పోలింగ్ ముగిసింది.. ఇక ఇప్పుడు ఆ పార్లమెంట్ స్థానంలో ఏపార్టీ జెండా ఎగరేస్తుంది? ఏ అభ్యర్థి గెలిచే అవకాశం ఉంది? ఇలా కొత్త చర్చ జరుగుతోంది.

ఎంపీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి ఎంతో మందిని ఆకర్షించిన చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో తాజాగా ఇప్పుడు గెలిచేది ఎవరు అనే దానిపై జోరుగా చర్చ సాగుతోంది. చేవెళ్ల పార్లమెంటు'పై ఇంత చర్చ జరగడానికి కారణం గతంలో ఇక్కడ రాజకీయ ఉద్దండులు ఎంపీ బరిలో నిలిచి దేశ రాజకీయాలను మర్చారు. చేవెళ్ల పార్లమెంట్ అంటేనే ఒక మినీ ఇండియా. వివిధ రాష్ట్రాల ప్రజలు ఇక్కడ నివసిస్తూ ఉంటారు. ఇక్కడి నుండి జైపాల్ రెడ్డి ఎంపీగా పోటీ చేసి కేంద్ర మంత్రి కూడా అయ్యారు. అందుకే ఈ స్థానానికి అంతటి క్రేజ్. మొన్న జరిగిన ఎంపీ ఎన్నికల్లో ఈ చేవెళ్ల పార్లమెంట్ నుండి బీఆర్ఎస్ నుండి కాసాని జ్ఞానేశ్వర్.. కాంగ్రెస్ నుండి డా. గడ్డం రంజిత్ రెడ్డి.. బీజేపీ నుండి కొండా విశ్వేశ్వర్ రెడ్డి బరిలో నిలిచారు. ఈ ముగ్గురు కూడా ఎన్నికల్లో గెలవడానికి తీవ్రంగా కృషి చేసారు. ఆయా పార్టీల జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు కూడా వారి అభ్యర్థు%ష%ల గెలుపుకోసం జోరుగా ప్రచారం నిర్వహించారు.

ఎలాగైనా సరే చేవెళ్ల పార్లమెంట్ పై జెండా పాతాలని కసితో పనిచేశాయి. మూడు ప్రధాన పార్టీలు, అందుకే చివరికి వరకు ఇక్కడ త్రిముఖ పోరే కొనసాగింది. దీనికి తోడు ఈసారి పోలింగ్ పర్సంటేజ్ కూడా కొద్దిగా పెరిగి.. 56.40 పోలింగ్ నమోదు అయ్యింది. గత ఎన్నికల్లో జరిగిన పోలింగ్ పర్సంటేజ్ తో చూస్తే ఈ సారి 3.15 శాతం పెరిగింది. పెరిగిన పోలింగ్ ఎవరికి ప్లస్ అవుతుంది. ఈ త్రిముఖ పోరులో ఎవరు గెలుస్తారు అనే దాని పై బెట్టింగులు కూడా జోరుగా నడుస్తున్నాయి. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా అందులో నాలుగు స్థానాలను బీఆర్ఎస్ పార్టీ గెలిచింది. మూడు అసెంబ్లీ స్థానాలను కాంగ్రెస్ దక్కించుకుంది. మొదటి నుండి కూడా బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఇక్కడ నల్లేరు మీద నడకే అనే ప్రచారం జరిగింది. కానీ కాంగ్రెస్, బీజేపీ కూడా ఈ సీటును చాలా సీరియస్ గానే తీసుకున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ చేవెళ్ల సీట్ దక్కించుకోవాలని కసిగా పని చేసింది. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా ఉన్న చేవెళ్ల పార్లమెంట్ స్థానంను దక్కించుకోవడానికి కాంగ్రెస్, బీజేపి పార్టీలు బాగానే కృషి చేసాయి. అంతే స్థాయిలో బీఆర్ఎస్ పార్టీ కూడా వ్యూహాలు చేస్తూ ముందుకు సాగింది. బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం మాజీ మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి లు అన్ని తామై ప్రచారం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఈ పార్లమెంటు పరిధిలో తన బస్సు యాత్రను ఏడు నియోజకవర్గాల కవర్ అయ్యేలా ప్లాన్ చేసి, ప్రచారం నిర్వహించారు. ఇక చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో కీలకమైన నియోజకవర్గం శేరిలింగంపల్లి నియోజకవర్గం. ఇక్కడి ప్రజలు ఏ పార్టీ వైపు నిలిచారు.? అనే చర్చ జోరుగా సాగుతోంది.

2014 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి కొండ విశ్వేశ్వర్ రెడ్డి, 2019లో అదే పార్టీకి చెందిన గడ్డం రంజిత్ రెడ్డి ఎంపీగా గెలుపొందారు. ఇలా చేవెళ్ల స్థానాన్ని బీఆర్ఎస్ పార్టీ కంచుకోటగా మార్చుకుంది. గత సెంటిమెంట్ పునరావృతం అవుతుందని బీఆర్ఎస్ ధీమాతో ఉన్నారు. తాజాగా దేశంలో, రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలతో ఆ పార్టీ ఓటు బ్యాంక్ తమవైపే మళ్లిందని కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు. చెక్కులేసుకుంటున్నారు. బీజేపీ పార్టీ నుండి ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు, రాష్ట్ర సీనియర్లు కొండ విశ్వేశ్వర్ రెడ్డి తరపున ప్రచారం చేయగా.. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి పక్షాన ఆ పార్టీ నుండి ఏఐసీసీ కీలక నేత రాహుల్ గాంధీ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ఇతర మంత్రులు ప్రచారం నిర్వహించారు. ఇలా గెలుపుపై ప్రధాన పార్టీ అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తుండగా.. చేవెళ్ల పార్లమెంట్ జెండా ఎగరవేసేది ఎవరో.. చేవెళ్ల నియోజకవర్గ ప్రజలు ఏ పార్టీ వైపు నిలిచారో అనే ఉత్కంఠ మాత్రం రాష్ట్ర వ్యాప్తంగా నెలకొంది. చేవెళ్ల సీటు ఎవరిని వరిస్తుందో జూన్ 4 వరకు వేచి చూడాల్సిందే!

# నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా

## నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేస్తాం

## పోలీస్ కమీషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపిఎస్



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 19 : ధనార్జనే ధ్యేయంగా కొంతమంది అక్రమార్కులు ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నకిలీ విత్తనాలు, కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్త విత్తనాలు అని చెప్పి రైతులకు అమ్మడం తీరా అవి సరైన దిగుబడి రాక రైతులు నష్టపోతున్నారు. రైతులు నకిలీ, కల్తీ విత్తన ముఠాల బారిన పడకుండా మేలు రకం విత్తనాలు విక్రయించే విధంగా నకిలీ, కల్తీ విత్తనాలు స్మగ్లింగ్ పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారులు అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని సిద్దిపేట పోలీస్ కమీషనర్ అనురాధ ఐపీఎస్ తెలిపారు. వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు ప్రయత్నాలు చేయడం జరుగుతుంది. వారిని అరికట్టడం లో భాగంగా వ్యవసాయశాఖ, టాస్క్ ఫోర్స్, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందితో కలిసి సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఈ బృందాలు రైతులను మోసం చేసే, నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై గతంలో కేసులు నమోదైన వారిపై నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించి వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.సిద్దిపేట జిల్లా పరిధిలో విత్తన, ఎరువుల దుకాణాలను, గోడౌన్లను ఆకస్మికంగా తనిఖీలు, అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్షలకు పంపించడం,రవాణా వాహనాలను కూడా ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుంది. లైసెన్స్ లు లేకుండా వ్యాపారం చేసే వారిపై, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాల జారీ చేయడం జరిగింది.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణాను జరిగే ప్రాంతాలు, మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేయడంతోపాటు నకిలీ, కల్తీ విత్తనాల అక్రమ రవాణాను, సరఫరా నిరోధించేందుకు ఇన్ఫార్మర్ వ్యవస్థను పటిష్టం చేయడం జరిగిందిని నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేయడానికి వెనుకడుగు వేయమని హెచ్చరించారు.

# లక్షల రూపాయల జీతాలను వదిలి లక్ష్యం కోసం పనిచేసే రాకేష్‌రెడ్డి ఎక్కడ.! పచ్చి బ్లాక్ మైలర్ సొల్లు కబుర్లు చెప్పే మోసగాడు ఎక్కడ.!

## ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని గెలిపించాలి

## భువనగిరిలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : వరంగల్ ,ఖమ్మం ,నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎన్నికలు మొదటి నుంచి గులాబీ అడ్డ నే, ఎమ్మెల్సి ఎన్నికల్లో మొదటినుంచి మనమే గెలుస్తున్నాం.ఓటర్లు అన్ని ఆలోచించి.ఓటయ్యాలి..గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని సార్లు గులాబీ పార్టీ గెలుస్తూ వస్తున్నది..ఈ సారి కూడా విజయం మనదే రాకేష్ రెడ్డి స్వయంకృషితో పైకి వచ్చాడు. హైలి ఎజేకెటెడ్ వ్యక్తి రాకెష్ రెడ్డి. మోడీ అన్ని వర్గాలను మోసం చేస్తూ వస్తున్నడు. విభజన హామీలను తుంగలో తొక్కారు.యాదాద్రి ఆలయాన్ని కేసీఆర్ అద్భుతంగా నిర్మించారు..మరి బీజేపీ వాళ్ళు గుడి కట్టి ఓట్లు అడుగుతున్నారు.మరి మనం కూడా యాదాద్రి ఆలయం కట్టాము..కాళేశ్వరం లాంటి ఆధునిక ఆలయాన్ని కూడా కట్టారు.కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో నంబర్ 1స్థానంలో నిలిచింది.ఉమ్మడి నల్గొండ లో మూడు మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశాం.యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మించాము..చేసిన పని సరిగా చెప్పుకోలేక పోయాము.అందుకే ఓటమి పాలయ్యాము.మా పాలనలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేసాము.అయినా స్వల్ప తేడాతో ఓటమి చెందాము.రుణమాఫీ పై కాంగ్రెస్ పూటకో మాట మారుస్తుంది.మనం ప్రశ్నించాలి..ఇవాళ తెలంగాణ ఆగం అయింది.420 హామీలను ఇచ్చి అన్నింటిని కాంగ్రెస్ మర్చిపోయింది

### ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డి ని గెలిపించాలి.. ధిక్కార స్వరం రాకేష్ రెడ్డి

30 వెల ఉద్యోగాలను కేసీఆర్ గారు భర్తీ చేస్తే,, వాటి జాయినియంగ్ లేటర్లు పంచుతూ రేవంత్ రెడ్డి సొంత డబ్బా కొనట్టుకుంటున్నాడు. ఇది సిగ్గుచేటుపచ్చి అబద్ధాలు రేవంత్ రెడ్డి వి మన రాకేష్ రెడ్డి విద్యావంతుడు.అటు వైపు ఉన్న ప్రత్యర్థి పచ్చి బ్లాక్ మైలర్ , సొల్లు కబుర్లు చెప్పే మోసగాడు.ఓటర్లు ఆలోచన చేయాలి.




# ఆకసాన రాకాసి ఉల్క

## రాత్రిని పగలులా మార్చిన వెలుగు

## స్పెయిన్, పోర్చుగల్‌లో అద్భుతం

న్యూఢిల్లీ, మే 19: రాత్రిపూట ఆకాశం ప్రకాశవంతంగా మారడాన్ని ఎప్పుడైనా చూశారా? స్పెయిన్, పోర్చుగల్ గగనతలంలో శనివారం రాత్రి ఆ అద్భుత దృశ్యమే ఆవిష్కృతమైంది. తీక్షణమైన నీలి రంగు కాంతితో చీకటిని చీల్చుకుంటూ ఓ భారీ ఉల్క భూమిపైకి దూసుకొచ్చింది. ఆ కాంతి తీవ్రత రాత్రిని పగలులా మార్చింది. ఆ వెలుగు కొన్ని వందల కిలోమీటర్ల దూరం వరకు కనిపించినట్టు తెలుస్తున్నది. అకస్మాత్తుగా జరిగిన ఈ ఘటనతో ప్రజలంతా జీవితకాల అనుభూతిని పొందారు. ఎంతో అరుదైన ఆ అద్భుత దృశ్యాన్ని తమ కెమెరాల ద్వారా వివిధ కోణాల్లో చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. దీంతో ఆ వీడియోలన్నీ వైరల్‌గా మారాయి. చివరికి ఆ ఉల్క భూమిపై పడిందా? లేదా? అన్న విషయాన్ని ఇప్పటివరకూ ఎవరూ నిర్ధారించలేదు. కానీ, అది పోర్చుగల్‌లోని క్యాస్ట్రో డైర్ పట్టణం సమీపంలో పడినట్టు వార్తలు వినిపిస్తున్నాయి.



## రాయికల్ ఫోటో గ్రాఫర్స్ కెమెరా క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 19 : జగిత్యాల జిల్లా రాయికల్ మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ కెమెరా క్లబ్ నూతన కార్యవర్గం ఆదివారం రోజున ఏర్పాటు చేశారు.ఈ కార్యవర్గం రెండు సంవత్సరాలు పదవి కాలం అధ్యక్షుడు గా తాళ్ల సురేష్, ప్రధానకార్యదర్శి గా గుగ్గిళ్ల రాజు,క్యాషియర్ గా రాజేందర్ లు ఎన్నికయ్యారు.



## దోపిడీ ,పీడనకు ,వ్యతిరేకంగా పోరాడిన మహా నాయకుడు సుందరయ్య

### సిఐటియు ఆధ్వర్యంలో

### 39వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

నల్లగొండ జిల్లా వార్తా మిర్రర్ ప్రతినిధి : దేశంలో దోపిడీ పీడన వివక్ష లేని సమ సమాజ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసిన మహా నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య లు అన్నారు. ఆదివారం శ్రీ సుందరయ్య సెంట్రింగ్ సొసైటీ (సిఐటియు) కార్యాలయంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అలగానిపాడు గ్రామంలో భూస్వామి కుటుంబంలో జన్మించి కుటుంబ సభ్యులు తన పేరును సుందర రామ్ రెడ్డి పేరు పెడితే కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గా మార్చుకున్నారు మన గ్రామంలో కుల వివక్ష లేకుండా గ్రామ మొత్తాన్ని సపంక్తి భోజనాలు పెట్టి ప్రజలను చైతన్యం చేసి ప్రజా ఉద్యమాలు నడిపినటువంటి వ్యక్తి కామ్రేడ్ సుందరయ్య. పార్లమెంటు కి ఎన్నికైన తర్వాత సైకిల్ మీదనే పార్లమెంటుకు వెళ్లి ప్రజా సమస్యలపై మొదట ప్రతిపక్ష నాయకుడుగా పార్లమెంటులో మాట్లాడే వ్యక్తి అని కొనియాడారు. కుటుంబ పరగా వచ్చిన ఆస్తిని పేదలకు పంచిన నిస్వార్థ నాయకుడు కామ్రేడ్ సుందరయ్య ఆదర్శ జీవితం గడిపాడని అన్నారు. దక్షిణ భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ని విస్తరించడంలో ఎంతో కృషి చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో ముందు ఉండి నిజాం కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నడిపాడని అన్నారు. కార్మిక హక్కుల కోసం సంఘాలు ఏర్పాటు చేసి కూలి కోసం భూమి కోసం అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించాలని కొనియాడారు వారి స్ఫూర్తితో నేటి పాలకులు అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు నిర్వహించడమే వారికి మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు సీఐటీయూ కార్యకర్తలు సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, శ్రీ సుందరయ్య సెంట్రింగ్ సొసైటీ అధ్యక్షులు బచ్చలకూరి గురువయ్య ,కార్యదర్శి దేవరంపల్లి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు పాక లింగయ్య, తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సాగర్ల మల్లయ్య, ఉపాధ్యక్షులు ఉంగరాల సైదులు, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీంద్ర కుమార్, మన్నె శంకర్ ,నోముల యాదయ్య, రాచకొండ గిరి, సోమనబోయిన యాదయ్య, దాసోజు ప్రభు చారి శ్రీనివాస చారి, సోమయ్య చారి రామచంద్రు, వెంకన్న నరసింహ మల్లేష్ సైదులు తదితరులు పాల్గొన్నారు



ఆకసాన రాకాసి ఉల్క

రాత్రిని పగలులా మార్చిన వెలుగు


స్పెయిన్, పోర్చుగల్‌లో అద్భుతం

న్యూఢిల్లీ, మే 19: రాత్రిపూట ఆకాశం ప్రకాశవంతంగా మారడాన్ని ఎప్పుడైనా చూశారా? స్పెయిన్, పోర్చుగల్ గగనతలంలో శనివారం రాత్రి ఆ అద్భుత దృశ్యమే ఆవిష్కృతమైంది. తీక్షణమైన నీలి రంగు కాంతితో చీకటిని చీల్చుకుంటూ ఓ భారీ ఉల్క భూమిపైకి దూసుకొచ్చింది. ఆ కాంతి తీవ్రత రాత్రిని పగలులా మార్చింది. ఆ వెలుగు కొన్ని వందల కిలోమీటర్ల దూరం వరకు కనిపించినట్టు తెలుస్తున్నది. అకస్మాత్తుగా జరిగిన ఈ ఘటనతో ప్రజలంతా జీవితకాల అనుభూతిని పొందారు. ఎంతో అరుదైన ఆ అద్భుత దృశ్యాన్ని తమ కెమెరాల ద్వారా వివిధ కోణాల్లో చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. దీంతో ఆ వీడియోలన్నీ వైరల్‌గా మారాయి. చివరికి ఆ ఉల్క భూమిపై పడిందా? లేదా? అన్న విషయాన్ని ఇప్పటివరకూ ఎవరూ నిర్ధారించలేదు. కానీ, అది పోర్చుగల్‌లోని క్యాస్ట్రో డైర్ పట్టణం సమీపంలో పడినట్టు వార్తలు వినిపిస్తున్నాయి.




## ఉత్సాహంగా.. ఉల్లాసంగా..
## ఎంప్లాయ్ ఫ్రెండ్లీ.. ఇప్పుడిదే ఇండస్ట్రీ సక్సెస్ మంత్రా

ప్రతీ సంస్థ నిర్వహణ వెనుక అనేక సవాళ్లు దాగుంటాయి. ముఖ్యంగా భిన్న ప్రాంతాలకు చెందిన ఎన్నో విభిన్న మనస్తత్వాలు కలిసి పనిచేస్తుంటాయి. ఈ ఉద్యోగులందరి మధ్య సమన్వయం అనేది అంత సులువేమీ కాదు. ఈ విధిని సమర్థవంతంగా నిర్వర్తించడంపైనే సంస్థ విజయం ఆధారపడి ఉన్నది. ఇక సంస్థ పెరుగుతున్నకొద్దీ విలీనాలు-కొనుగోళ్లు అనేవి అత్యంత సహజం. ఇలాంటప్పుడు మరో సంస్థకు చెందిన ఉద్యోగుల్నీ కలుపుకొనిపోవడం ఒక రకంగా కత్తిమీద సామే అని చెప్పవచ్చు. ఎందుకంటే అప్పటికే ఉన్న ఉద్యోగులతో రకరకాల అభిప్రాయ బేధాలు తలెత్తుతాయి. వాటిని అధిగమిస్తేనే సదరు సంస్థ మరో స్థాయికి పోగలదు. ఈ టాస్క్‌ను యాక్సిస్ బ్యాంక్ తెలివిగా పూర్తిచేసింది. సిటీ ఇండియా రిటైల్ బ్యాంకింగ్, రుణాలు, క్రెడిట్ కార్డులు, వెల్త్ మేనేజ్‌మెంట్ వ్యాపారాలను యాక్సిస్ హస్తగతం చేసుకున్న విషయం తెలిసిందే. రూ.11,603 కోట్ల ఈ డీల్ పూర్తవడం ఒకెత్తయితే.. తదనంతర పరిస్థితులను చక్కదిద్దడం మరో ఎత్తు. ఈ సవాల్‌ను ఎంప్లాయ్ ఫ్రెండ్లీ విధానాలతో బ్యాంక్ జయించింది. దేశంలో మూడో అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకైన యాక్సిస్ బ్యాంక్‌లో అప్పటికే లక్షకుపైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ సమయంలో సిటీ ఇండియా నుంచి దాదాపు మరో 3,200 మంది వచ్చి చేరారు. వీరందరికీ తగిన గుర్తింపు దక్కాలి. ఎవ్వరి మనసుల్నీ నొప్పించకుండా బాధ్యతల్ని పంచాలి. ఆయా విభాగాల్లో వారిని సర్దుబాటు చేయాలి. ఇందుకు యాక్సిస్ బ్యాంక్ ఎంచుకున్న మార్గం GIG-A. 2020లో కరోనా సమయంలో తెచ్చిన ఈ కార్యక్రమం ఇప్పటికీ బ్యాంక్‌లో అమల్లో ఉన్నది. ఇది ప్రత్యామ్నాయ పని విధానాలను కల్పిస్తుంది. నిజానికి బ్యాంకింగ్ రంగంలో హైబ్రిడ్ వర్క్‌ను పరిచయం చేసింది యాక్సిసే. కస్టమర్లను నేరుగా కలవడానికి వీల్లేని ఉద్యోగులు వారానికి రెండుసార్లు ఆఫీసుకు వస్తే చాలు. అందుకే యాక్సిస్ బ్యాంక్ ఉద్యోగుల్లో నేటికీ సుమారు 4,000 మంది ఇంటి దగ్గర్నుంచే తమ పనిని పూర్తి చేసుకుంటున్నారు. మొత్తానికి ఉద్యోగులు సంతోషంగా ఉంటే.. పని వేగంగా, నాణ్యతతో జరిగిపోతుందనడానికి యాక్సిస్ బ్యాంక్‌లోని వాతావరణమే నిదర్శనం అని చెప్పవచ్చు. ఎంప్లాయ్ ఫ్రెండ్లీ విధానాలతోనే అది సాధ్యమని ఇండస్ట్రీ ఎక్స్‌పర్ట్స్ కూడా అంటున్నారు.




## మహిళా సమ్మాన్‌తో లాభాలెన్నో..

పోస్టాఫీస్ ప్రవేశపెట్టిన మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ స్కీం మహిళలకు విశేషంగా లాభాలను పంచుతున్నది. ఈ పథకం కాలవ్యవధి రెండేండ్లు. కనిష్ఠంగా రూ.1,000, గరిష్ఠంగా రూ.2 లక్షలదాకా డిపాజిట్ చేసుకోవచ్చు. ఇలా డిపాజిట్ చేసిన మహిళలకు రెండేండ్ల తర్వాత వడ్డీల రూపంలో మరో రూ.30 వేలకుపైగా అదనంగా లభిస్తాయి. ఈ స్కీంపై 7.5 శాతం వార్షిక వడ్డీ ఉన్నది. రూ.2 లక్షల పెట్టుబడిపై తొలి ఏడాది రూ.15 వేలు వడ్డీ రూపంలో వస్తుంది. రెండో ఏడాది మరో రూ.16,125 వస్తాయి. అంటే రూ.2 లక్షలపై రూ.31,125 అదనంగా అందుకోవచ్చు. అయితే ఒక ఆర్థిక సంవత్సరంలో పొందే వడ్డీ ఆదాయం రూ.40,000 దాటితే టీడీఈఎస్ వర్తిస్తుంది. సీనియర్ సిటిజన్లపై ఈ భారం పడుతున్నది. అయినప్పటికీ పోస్టాఫీస్ ప్రవేశపెట్టిన అన్ని స్కీంలలో ఇదే అత్యుత్తమ పథకమని చెప్పవచ్చు. మహిళా సాధికారత, స్వావలంబన లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఈ స్కీం కింద డిపాజిట్ చేసిన వారికి ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 80సీ కింద పన్ను ప్రయోజనాలైతే లభిస్తున్నాయి. ఇక పదేండ్ల వయస్సు దాటిన ఆడపిల్లల నుంచి ఎంత వయసు మహిళలైనా ఇందులో చేరవచ్చు. అయితే భారతీయులై ఉండాలి. కేవలం ఆడవారి కోసమే ఉద్దేశించిన ఈ పథకంలో ఆడపిల్లల తరఫున వారి సంరక్షకులు, తల్లిదండ్రులు పెట్టుబడులు పెట్టవచ్చు.




## అమెరికాలోనూ రియల్ ఎస్టేట్ కుదేలు..
## విక్రయాలు లేక 50 శాతం డిస్కౌంట్లు ప్రకటిస్తున్న రియల్టర్లు

అమెరికాలో రియల్ ఎస్టేట్ రంగం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నది. ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకొన్న ఇండ్లు, అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, భారీ భవంతులు, ఆఫీసు స్థలాలు విక్రయాలు లేక ఘోస్ట్ హౌస్‌లుగా మారుతున్నాయి. అమ్మకాలు భారీగా పతనమవ్వడంతో రియల్టర్లు డిస్కౌంట్ల బాట పడుతున్నారు. 50 శాతం మేర రాయితీ ప్రకటిస్తున్నారు.

**రుణాల భారం భరించలేక..**

కరోనా సృష్టించిన విలయం అమెరికాపై తీవ్రంగా పడింది. వాణిజ్య కార్యకలాపాలే కాదు రియల్ ఎస్టేట్ లావాదేవీలు కూడా గణనీయంగా పడిపోయాయి. అయితే, సంక్షోభం ముగిసిన తర్వాత విక్రయాలు ఊపందుకొంటాయనుకొన్న రియల్టర్ల అంచనాలు తారుమారయ్యాయి. ఆర్థిక సంక్షోభ భయాలు, కరోనా నేర్పించిన ఆరోగ్య సంరక్షణ పాఠాలతో వైద్య ఖర్చులకు బడ్జెట్‌ను పెద్దమొత్తంలో కుటుంబాలు కేటాయించడం, వర్క్ ఫ్రమ్ హోమ్ కల్చర్ పెరగడంతో ఆఫీసు స్పేస్‌లకు గిరాకీ తగ్గడం వెరసి రియల్ ఎస్టేట్ రంగంపై పెను ప్రభావం పడింది. కరోనాకు ముందు బ్యాంకుల నుంచి వడ్డీకి పెద్ద మొత్తంలో రుణాలను తీసుకొచ్చిన రియల్ ఎస్టేట్ సంస్థలు భారీ భవనాలను నిర్మించాయి. విక్రయాల ద్వారా వచ్చిన మొత్తంతో బ్యాంకు బకాయిలను చెల్లించాలనుకొన్నాయి. కానీ, కరోనా తర్వాత కొనుగోలుదారుల నుంచి ఆశించిన మేర స్పందన రావట్లేదు. మరోవైపు బ్యాంకుల నుంచి ఒత్తిడి పెరగసాగింది. దీంతో చేసేదేమీ లేక నిర్మాణం ఖర్చుల కంటే తక్కువ మొత్తాలకే విక్రయాలు జరుగుతున్నాయి. మన్‌హట్టన్‌లో ఓ బ్రోకర్ ఓ భారీ భవంతిని 50 శాతం డిస్కౌంట్‌తో ఇటీవల కొనుగోలు చేశాడు. లాస్‌ఏంజెల్స్‌లో ఓ బహుళ అంతస్తుల భవనాన్ని ఓ వ్యక్తి పదేండ్ల కిందట కొనుగోలు చేశాడు. గత డిసెంబర్‌లో దాన్ని కొన్న ధర కంటే 45 శాతం తక్కువకు విక్రయించాడు. ఇలా చెప్పుకొంటూ పోతే ఈ జాబితా పెద్దదే. అమెరికాలోనే కాకుండా జర్మనీ వంటి ఐరోపా దేశాలతో పాటు భారత్‌లోనూ రియల్ ఎస్టేట్ కుదేలవుతున్న సంకేతాలు కనిపిస్తున్నట్టు నిర్మాణరంగ నిపుణులు చెబుతున్నారు.




## మరింత సరళతరం
## కానున్న ఎఫ్‌డీఐ నిబంధనలు!

న్యూఢిల్లీ, మే 18: విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు నిబంధనలు మరింత సరళతరంకాబోతున్నాయి. ఇటీవల స్పేస్ రంగంలోకి వచ్చే విదేశీ పెట్టుబడులను నిబంధనలను సరళతరం చేసిన కేంద్ర సర్కార్..ఎంపిక చేసిన రంగాల్లో ఎఫ్‌డీఐ నిబంధనలు మారే అవకాశాలున్నాయని. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన నూతన సర్కార్ ఈ నిబంధనలను మార్చే అవకాశాలున్నాయని డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్(డీపీఐఐటీ) సెక్రటరీ రాజేశ్ కుమార్ సింగ్ తెలిపారు. ఏప్రిల్-డిసెంబర్ 2023 మధ్యకాలంలో దేశంలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఏడాది ప్రాతిపదికన 13 శాతం తగ్గి 32.03 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, టెలికం, ఆటో, ఫార్మా రంగాల్లో ఎఫ్‌డీఐలు తగ్గుముఖం పట్టడం ఇందుకు కారణమని తాజా నివేదికలో వెల్లడించింది. అలాగే ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటీవ్ స్కీమ్స్(పీఎల్ఐ) కింద ఇప్పటి వరకు రూ.1.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అలాగే ఈ సంస్థలు రూ.9 లక్షల కోట్ల విక్రయాలు జరపగా, రూ.3.45 లక్షల కోట్ల ఎగుమతులు చేశాయని, 8 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాయన్నారు.

# ఊగిసలాటల్లోనే..




గత వారం దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. తీవ్ర ఒడిదొడుకులకు లోనైనా.. మదుపరులు పెట్టుబడులకే మొగ్గారు. దీంతో అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,341.47 పాయింట్లు ఎగిసి 74,005.94 వద్ద స్థిరపడింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 446.80 పాయింట్లు అందుకుని 22,502 దగ్గర నిలిచింది. ఇక శనివారం రెండు దఫాలుగా 1: 45 గంటలపాటు జరిగిన ప్రత్యేక ట్రేడింగ్‌లోనూ ఇన్వెస్టర్లు పెట్టుబడులకే ప్రాధాన్యత ఇచ్చారు. అయినప్పటికీ ఈ వారం సూచీలు లాభ, నష్టాల మధ్య ఊగిసలాటకు లోను కావచ్చన్న అంచనాలు నిపుణుల నుంచి వస్తున్నాయి. ఈ క్రమంలోనే లాభాల స్వీకరణకే వీలుందన్న అభిప్రాయాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ సరళి.. ఇన్వెస్టర్లలో గుబులు పుట్టిస్తున్నదన్న వార్తలు చూస్తూనే ఉన్నాం. ఫలితంగా పెట్టుబడులపై వేచిచూసే ధోరణిని మదుపరులు అవలంభించవచ్చు. అయితే ఆయా రంగాల షేర్లలో పెట్టుబడులకూ దిగే వీలున్నదని మరికొందరు మార్కెట్ విశ్లేషకులు చెప్తున్నారు. ఎప్పట్లాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్లు, విదేశీ సంస్థాగత మదుపరుల పెట్టుబడులు, అంతర్జాతీయ పరిణామాలు ఈ వారం కూడా భారతీయ స్టాక్ మార్కెట్ల తీరును నిర్దేశించనున్నాయి. నిఫ్టీకి 22,300 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,000 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం 22,700-22,900 మధ్యకు నిఫ్టీ వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.




## ఉద్యోగులకు
## 8 నెలల జీతం బోనస్!.. శుభవార్త చెప్పిన కంపెనీ

గత కొన్ని రోజులుగా దిగ్గజ కంపెనీలు ఖర్చులను తగ్గించుకోవడానికి ఉద్యోగులను తొలగిస్తూనే ఉన్నాయి. ఉద్యోగాలు ఎప్పుడు పోతాయో తెలియకుండా ఇప్పటికీ చాలామంది బిక్కుబిక్కుమంటూ ఉన్నారు. ఈ తరుణంలో సింగపూర్ ఎయిర్‌లైన్స్ తన ఉద్యోగులకు ఎగిరి గంతేసే శుభవార్త ప్రకటించింది. ఇందులో భాగంగానే ఎనిమిది నెలల బోనస్ అందిస్తామని పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగపూర్ ఎయిర్‌లైన్స్ రికార్డు స్థాయిలో 1.98 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించినట్లు పేర్కొంది. ఏడాది పొడవునా విమాన ప్రయాణాలకు డిమాండ్ భారీగా పెరిగిన కారణంగా ఈ సంస్థ గొప్ప లాభాలను ఆర్జించింది. కరోనా మహమ్మారి తగ్గుముఖం పట్టిన తరువాత చైనా, హాంకాంగ్, జపాన్, తైవాన్ తమ సరిహద్దుల మళ్లీ ప్రారంభమయ్యాయి. దీంతో ఎయిర్‌లైన్స్ లాభాలను గడించింది. ప్రపంచంలోనే అత్యుత్తమ విమానయాన సంస్థగా సింగపూర్ ఎయిర్‌లైన్స్.. 'స్కైట్రాక్స్ వరల్డ్ ఎయిర్‌లైన్ అవార్డ్' పొందింది. ఈ అవార్డును ఈ ఎయిర్‌లైన్స్ గతంలో ఐదు సార్లు సొంతం చేసుకుంది. 23 ఏళ్ల చరిత్ర కలిగిం సింగపూర్ ఎయిర్‌లైన్స్ ఆరు సార్లు ఈ అవార్డును దక్కించుకుని సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది.

## పెట్టుబడుల సునామీ.. టాటా మోటార్స్ కీలక నిర్ణయం




టాటా మోటార్స్ గ్రూప్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్థిక సంవత్సరం 2025 (ఏప్రిల్ 1, 2024 నుంచి మార్చి 31, 2025)లో ఆటోమొబైల్ విభాగంలో సుమారు రూ.43వేల కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక సంవత్సరం 2024లో టాటా గ్రూప్ మొత్తం దాదాపు రూ. 41,200 కోట్లు పెట్టుబడులు పెట్టింది. ఈ పెట్టుబడుల్లో జాగ్వార్ ల్యాండ్ రోవర్ వాహనాల తయారీ, కొత్త టెక్నాలజీలకు గాను సుమారు రూ. 30,000 కోట్లు, టాటా మోటార్స్‌కు రూ. 8,000 కోట్లు పెట్టుబడులు పెట్టగా.. అందులో మిగిలిన మొత్తాన్ని ఇతర విభాగాలకు ఖర్చు చేసింది. అయితే ఈసారి ఆర్థిక సంవత్సరం 2025లో మాత్రం పెట్టుబడల మొత్తాన్ని భారీగా పెంచనుందని సమాచారం. టాటా మోటార్స్ గ్రూప్ సీఎఫ్ఓ పీబీ బాలాజీ ఓ సదస్సులో మాట్లాడుతూ జాగ్వార్ ల్యాండ్ రోవర్ కోసం రూ. 35,000 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు తెలిపారు. అంతేకాదు దశల వారీగా ఉత్పత్తిని పెంచనున్నామని, అందుకే ఆర్థిక సంవత్సరం 2025లో జేఎల్ఆర్ విభాగంపై పెట్టుబడులు ఆరుశాతం పెంచామన్నారు. ఇక తమ లక్ష్యాలకు అనుగుణంగా వచ్చే సంవత్సరం నాటికి తమ ఉత్పత్తుల్ని మార్కెట్‌కి పరిచయం చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు.




## భారత్ ఫార్మా కంపెనీలకు అమెరికా కీలక ఆదేశాలు

భారత్‌కు చెందిన ప్రముఖ ఫార్మా కంపెనీలు డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, సన్ ఫార్మా మరియు అరబిందో ఫార్మాకు అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (USFDA) కీలక ఆదేశాలు జారీ చేసింది. తయారీ సమస్యల కారణంగా యూఎస్ మార్కెట్‌లో ఉన్న ఉత్పత్తులను రీకాల్ చేయాలని ఆదేశించింది. న్యూజెర్సీలోని ప్రిన్స్‌టన్‌లో ఉన్న డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ జావిగ్టర్ (Javygtor), సాప్రోప్టెరిన్ డైహైడ్రోక్లోరైడ్‌ను రీకాల్‌కు సిద్ధమైంది. సన్ ఫార్మా సైతం ఫంగల్ ఇన్ఫెక్షన్ల చికిత్సకు ఉపయోగించే యాంఫోటెరిసిన్ బి లిపోసోమ్ రీకాల్ చేస్తున్నట్లు యూఎస్ఎఫ్‌డీఏ తెలిపింది. అదే విధంగా, అరబిందో ఫార్మా అమెరికన్ మార్కెట్‌లో ఆందోళనకు చికిత్స చేయడానికి ఉపయోగించే క్లోరాజెపేట్ డిపోటాషియం టాబ్లెట్‌లను (3.75mg, 7.5 mg) రీకాల్ చేస్తోంది.



## డాటా సెంటర్లకు డిమాండ్

న్యూఢిల్లీ, మే 18: భారత్‌లో డాటా సెంటర్లకు ఉన్న డిమాండ్ నేపథ్యంలో దేశీయ, అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజాలు ఇక్కడ డాటా సెంటర్లను ఏర్పాటు చేయడానికి ముందుకొస్తున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా డాటా సెంటర్ల సామర్థ్యం 950 మెగావాట్లకు చేరుకున్నదని రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సీబీఆర్ఈ తాజాగా వెల్లడించింది. ఆసియా పసిఫిక్ దేశాలైన ఆస్ట్రేలియా, హాంకాంగ్, జపాన్, సింగపూర్, కొరియా దేశాలను అధిగమించినట్లు అయిందని తెలిపింది. చైనా తర్వాత అత్యధిక కెపాసిటీ సామర్థ్యం కలిగివున్నది భారత్‌లోననే తెలిపింది. జపాన్‌లో డాటా సెంటర్ల కెపాసిటీ 773 మెగావాట్లు కాగా, సింగపూర్‌లో 718 మెగావాట్లు, హాంకాంగ్‌లో 613 మెగావాట్లు, కొరియాలో 531 మెగావాట్లు. 2024 నుంచి 2026 మధ్యకాలంలో భారత్‌లో అదనంగా 850 మెగావాట్ల కెపాసిటీ కలిగిన డాటా సెంటర్లు అందుబాటులోకి రానున్నట్లు సీబీఆర్ఈ చైర్మన్, సీఈవో అన్షుమన్ మ్యాగజైన్ తెలిపారు. బహుళజాతి కార్పొరేట్ సంస్థలకు భారత్ కేంద్ర బిందువుగా మారుతున్నదని, ముఖ్యంగా తమ డిజిటల్ సేవలను ఇక్కడి నుంచే అందించడానికి డాటా సెంటర్లను ఏర్పాటు చేయడానికి ముందుకొస్తున్నాయన్నారు.

## హడలెత్తించిన
## బంగారం, వెండి ధరలు నేడు ఇలా..

దేశవ్యాప్తంగా హడలెత్తించిన బంగారం, వెండి ధరలు ఈరోజు (మే 19) స్థిరంగా ఉన్నాయి. నిన్నటి రోజున తులం బంగారం రూ.880, వెండి కేజీకి ఏకంగా రూ.4000 పెరిగి కొనుగోలుదారులను హడలెత్తించాయి. ఈరోజు ధరలు స్థిరంగా కొనసాగడంతో కాస్త ఉపశమనం లభించినట్లయింది. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ సహా రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో ఈరోజు 22 క్యారెట్ల బంగారం తులం (10 గ్రాములు) ధర రూ.68,400 వద్ద, 24 క్యారెట్ల పసిడి రూ. 74,620 వద్ద కొనసాగుతున్నాయి. ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.68,550, అలాగే 24 క్యారెట్ల పసిడి రూ.74,770 వద్ద ఉన్నాయి. ముంబైలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.68,400లుగా, 24 క్యారెట్ల స్వర్ణం రూ.74,620 లుగా ఉన్నాయి. ఇక చెన్నైలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.68,500 వద్ద 24 క్యారెట్ల పసిడి రూ.74,730 వద్ద స్థిరంగా కొనసాగుతోంది.



# మా నాన్న.. ప్రణబ్ ముఖర్జీ

శర్మిష్ఠ ముఖర్జీ.. భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కూతురు. గతంలో ఢిల్లీ కాంగ్రెస్ నాయకురాలు కూడా. తన తండ్రి అనుభవాల ఆధారంగా ఆమె రాసిన 'ప్రణబ్, మై ఫాదర్' వివాదాస్పదమైంది. ఈ పుస్తకానికి తన మరణానంతరమే ఓ రూపం ఇవ్వాలని ప్రణబ్ షరతు పెట్టారట. ఆ కోరిక ప్రకారమే.. రెండేండ్లపాటు శ్రమించి ప్రతి వాక్యంలో తండ్రి హృదయాన్ని ఆవిష్కరించారు శర్మిష్ఠ. గ్రామీణ పశ్చిమ బెంగాల్‌లో జన్మించిన ప్రణబ్ ముఖర్జీ రాష్ట్రపతి భవన్ వరకు సాగించిన ప్రస్థానాన్ని ఈ పుస్తకంలో వివరించారు. తన తండ్రి రాజకీయ జీవితంలో ఇందిరాగాంధీతో పనిచేయడం ఒక బంగారు అధ్యాయం అంటారామె. ఇందులో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు, ప్రణబ్ ముఖర్జీ స్నేహం గురించి కూడా ప్రస్తావించారు.పీవీ మరణానంతరం ఆయన పార్థివదేహాన్ని ఢిల్లీలో కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలోకి అనుమతించకపోవడం తన తండ్రిని ఎంతో బాధపెట్టిందని తెలిపారు. "రాహుల్ గాంధీ తన ఘనమైన వారసత్వానికి గర్విస్తాడు కానీ, అతనిలో నెహ్రూ, ఇందిర, రాజీవ్‌లో ఉండే సూక్ష్మబుద్ధి , రాజకీయ చతురత లోపించాయి" అని ప్రణబ్ వ్యాఖ్యానించారని ఈ పుస్తకంలో పేర్కొనడం కలకలం రేపింది. కాంగ్రెస్ బలోపేతం కావాలంటే పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం తప్పనిసరి అనేది ప్రణబ్ ఆకాంక్ష అంటారామె. ఈ పుస్తకంలోని అంశాలు వివాదాస్పదం అయితే కావచ్చు కానీ, ప్రణబ్ కూతురిగా శర్మిష్ఠ చిత్తశుద్ధిని, రాతలోని నిజాయతీని శంకించలేం.

# ఆకట్టుకోనున్న యాపిల్ వాచ్ స్పెషల్ ఎడిషన్



న్యూఢిల్లీ : యాపిల్ వాచ్‌లో కీలక మార్పులతో యూజర్లను ఆకట్టుకునేందుకు కంపెనీ కసరత్తు సాగిస్తోంది. 2024లో రానున్న యాపిల్ వాచ్‌లో స్లన్నింగ్ డిజైన్‌తో పాటు బీపీ మానిటరింగ్, స్లీప్ అప్నియా ట్రాకర్ వంటి రెండు కీలక హెల్త్ ఫీచర్లను ప్రవేశపెట్టనుందని బ్లూమ్‌బర్గ్‌కు చెందిన మార్క్ గుర్మన్ అంచనా వేశారు. తన న్యూస్‌లెటర్ ద్వారా రాబోయే టెక్ ఉత్పత్తులకు సంబంధించిన సమాచారం షేర్ చేసే గుర్మన్ తాజాగా యాపిల్ వాచ్ స్పెషల్ వెర్షన్‌కు సంబంధించిన వివరాలు ప్రస్తావించారు. వాచ్ యానివర్సరీ సందర్భంగా యాపిల్ న్యూ వెర్షన్‌ను తీసుకువస్తోంది. మరింత స్టైల్‌గా కనిపించేలా స్పెషల్ ఎడిషన్‌ను యాపిల్ తన కస్టమర్ల ముందుకు తీసుకువస్తుందని గుర్మన్ వెల్లడించారు. ఈ వాచ్ ప్రస్తతమున్న వాచ్‌ల కంటే విభిన్నంగా కనిపిస్తుందని కస్టమర్లు ఈ క్రేజీ డివైజ్ కోసం ఆసక్తిగా వేచిచూస్తున్నారు. బీపీ రీడింగ్ చూపడంతో పాటు రక్తపోటుకు సంబంధించి సమస్యాత్మకంగా మారే మార్పులపై ఈ వాచ్ అలర్ట్ చేస్తుందని చెబుతున్నారు. ఇక నిద్రలో కొన్ని క్షణాల పాటు శ్వాస ఆగిపోయే పరిస్థితిని పసిగట్టి హెచ్చరించే ఫీచర్ యాపిల్ వాచ్ స్పెషల్ ఎడిషన్‌లో జోడించడంతో ఇది ప్రజలకు ఉపయోగకరమైన హెల్త్ పీచర్‌గా ఉపకరిస్తుందని చెబుతున్నారు.



# చలికాలంలో జుట్టు ఎక్కువగా రాలిపోతుందా?

మన ఒంటి మీద ఉన్నట్టే తలమీదా చర్మమే ఉంటుంది. సాధారణంగా చలికాలం చర్మం పగులుతుంది. తల చర్మం కూడా పొడిబారుతుంది. క్రమంగా పగిలి పెచ్చులుగా మారుతుంది. శీతకాలం చుండ్రు రావడమంటే ఇదే. ఆ పెచ్చులు చర్మం మీది తైల గ్రంథుల్ని మూసేస్తాయి. దీంతో, జుట్టు రాలుతుంది. తలకు తరచూ నూనె పెట్టడం వల్ల ఈ సమస్యను కొంతమేర నివారించవచ్చు. ఇక, శరీరం లోపలి నుంచి కూడా నూనెలను అందించేందుకు ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్ చాలా ముఖ్యం. వాల్‌నట్స్, అవిసె, గుమ్మడి గింజల్లాంటి వాటితోపాటు సాల్మన్ ఫిష్‌లో ఇందుకు పనికొచ్చే ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. పొరలుగా వస్తున్నదీ అంటే మృత చర్మం కిందే లెక్క. ఆ స్థానంలో కొత్త చర్మం ఏర్పడాలి. ఇందుకు ప్రొటీన్లు అవసరం. ఆ ప్రయత్నంలో కోడి మాంసం, చేపలు, పాలు, పాల ఉత్పత్తుల్లాంటి వాటితో పాటు దాల్ సూప్, పనీర్ సలాడ్ లాంటివి తీసుకోవచ్చు. విటమిన్-ఎ, ఫోలిక్ యాసిడ్, బి6, బయోటిన్ జుట్టు ఆరోగ్యానికి కీలకం. చర్మం మీది సెబాషియస్ గ్రంథి సీబమ్ అనే నూనెలాంటి పదార్థాన్ని తయారు చేస్తుంది. తద్వారా చర్మాన్ని తేమగా ఉంచుతుంది. దీని ఉత్పత్తిని పెంచేందుకు విటమిన్-ఎ ఎంతో సాయపడుతుంది. క్యారెట్, గుమ్మడి, పాలకూర, ఇతర ఆకుకూరలు, రంగుల కూరగాయల్లో ఇది ఉంటుంది. చర్మంలోని కొత్త కణాల పెరుగుదలకు ఫోలిక్ యాసిడ్ దోహదపడుతుంది. రకరకాల నట్స్, సోయా, ఆకుకూరల్లో ఈ ఫోలిక్ యాసిడ్ దొరుకుతుంది. చుండ్రును అరికట్టేందుకు విటమిన్- బి6 ఉపకరిస్తుంది. బియ్యం, గోధుమ, జొన్నలాంటి ధాన్యాలతో పాటు గుడ్డు పచ్చసొన, మటన్ లివర్‌లోనూ బి6 లభిస్తుంది. ఇక జుట్టు రాలడాన్ని అరికట్టడానికి బయోటిన్ సాయపడుతుంది. ఈ పదార్థం గుడ్డు, లివర్, సోయాలో ఉంటుంది. అవసరమైతే డాక్టర్‌ను సంప్రదించి బయోటిన్ సప్లిమెంట్లను వాడవచ్చు. కేశాలను సంరక్షించుకోవచ్చు.

# హ్యాపీ.. మానిక్యూర్!

క్రిస్మస్ సంబురాల్లో అలంకరణదే అగ్రస్థానం. తగ్గేదేలే అన్నట్టు ఉంటుంది అమ్మాయిల ముస్తాబు. అందులోనూ చేతిగోళ్ల సింగారింపులో రకరకాల థీమ్స్ వస్తున్నాయి. స్టార్స్, కేక్స్, క్యాండిల్స్, బెల్స్, క్రిస్మస్ తాత.. ఇలా అనేక బొమ్మలు గోటి మీదికి ఎక్కుతున్నాయి. వీటికి త్రీడీ ఎఫెక్ట్ కూడా ఇస్తున్నారు.





# అగ్గంటుకుంది సంద్రం.. ఆ గుండె మండే ఆకసం..



ఎన్టీఆర్ 'దేవర' సినిమాలోని ఫస్ట్ సాంగ్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. ఇందులోని ఎన్టీయార్ కేరక్టరైజేషనే ఈ పాట. తారక్ మాస్ ఇమేజ్‌ని దృష్టిలో పెట్టుకొని అద్భుతంగా ఈ పాటను మలిచారు దర్శకుడు కొరటాల శివ. మాస్ ప్రేక్షకులకు విందుభోజనం లాంటి సినిమాగా 'దేవర' తెరకెక్కుతున్నదని ఈ పాట చూస్తే అర్థమవుతుంది. 'అగ్గంటుకుంది సంద్రం.. ఆ గుండె మండే ఆకసం.. అరాచకాలు భగ్నం.. చల్లారే చెడు సాహసం..' అంటూ సాగే ఈ పాటను రామజోగయ్యశాస్త్రి రాయగా, అనిరుధ్ రవిచంద్రన్ స్వరపరిచి, ఆలపించారు. ఇందులోని హీరో గుణగణాలను, వీరత్వాన్ని తన సాహిత్యంతో అద్భుతంగా ఆవిష్కరించారు గీత రచయిత రామజోగయ్యశాస్త్రి. ఇక అనిరుధ్ సంగీతం మాస్‌ని ఉర్రూతలూగించేలా ఉంది. వెన్నెల్లో అందంగా కనిపించే సముద్రాన్ని రక్తసిక్తంగా చూపిస్తూ, తెగిపడిన శరీర భాగాలతో, దారుణమైన మారణాయుధాలతో ఆద్యంతం పోరాటాలతోనే ఈ పాట సాగింది. ఎన్టీయార్ మాస్ అవతార్ అభిమానులు పండుగ చేసుకునేలా ఉంది. రెండు పార్టులుగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని నందమూరి కల్యాణ్‌రామ్, కొసరాజు హరికృష్ణ, సుధాకర్ మిక్కిలినేని కలిసి నిర్మిస్తున్నారు. అక్టోబర్ 10న సినిమా విడుదల కానుంది.



# గుడ్ బ్యాడ్ అగ్లీ..

తమిళ స్టార్ హీరో అజిత్‌కుమార్ హీరోగా రూపొందుతోన్న ద్విభాషా చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. అదిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వంలో మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవలే హైదరాబాద్‌లో ఈ సినిమా షూటింగ్ మొదలైంది. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుగుతున్నది. ప్రమోషన్‌లో భాగంగా ఆదివారం అభిమానులకోసం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఫస్ట్‌లుక్‌ని మేకర్స్ విడుదల చేశారు. టైటిల్‌కి తగ్గట్టు మూడు భిన్నమైన కోణాల్లో అజిత్ కనిపిస్తున్నారు. మూడు లుక్స్‌లో మూడు డిఫరెంట్ వేరేషన్స్‌తో అజిత్ మెస్మరైజ్ చేస్తారని మేకర్స్ చెబుతున్నారు. వచ్చే సంక్రాంతికి విడుదల కానున్న ఈ సినిమాకు కెమెరా: అభినందన్ రామానుజం, సంగీతం: దేవిశ్రీప్రసాద్.



# ఏవరా బుజ్జి?

'కల్కి 2898ఏడీ' చిత్రానికి చెందిన ప్రమోషన్స్‌ని మేకర్స్ మొదలు పెట్టినప్పట్నుంచీ ప్రేక్షకుల్లో సినిమాపై ఆసక్తి, అంచనాలు అంతకంతకూ పెరుగుతూ ఉన్నాయి. రీసెంట్‌గా ద్రోణసుతుడైన అశ్వద్ధామగా అమితాబ్‌ని చూసినప్పట్నుంచీ, ఈ సినిమా విడుదల తేదీ అయిన 'జూన్ 27' కోసం ప్రేక్షకుల రెట్టించిన ఉత్సాహంతో ఎదురుచూస్తున్నారు. భాష లకు అతీతంగా తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో ఈ టీజర్ విశేష ఆదరణ పొందింది. ఇదిలావుంటే.. 'కల్కి వరల్డ్' నుంచి త్వరలో మరో సూపర్‌స్టార్ రివీల్ కానున్నారు. ఇందులో ప్రభాస్ 'భైరవ'గా కనిపించనున్న విషయం తెలిసిందే. ఆ భైరవ ప్రాణమిత్రుడైన బుజ్జి ఈ నెల 22న ప్రేక్షకులకు కనిపించనున్నాడు. అసలు ఎవరా బుజ్జి?.. 'కల్కి వరల్డ్'లో ఈ బుజ్జి స్థానం ఏంటి? ఈ ప్రశ్నలకు సమా ధానంగా ఓ చిన్న వీడియోను కూడా మేకర్స్ విడుదల చేశారు. ఆ వీడియోను బట్టి 'బుజ్జి' అంటే పలు ప్రత్యేకతలతో కూడు కున్న భైరవ 'కారు' అని తెలుస్తున్నది. ఈ నెల 22న బుజ్జిని పూర్తిస్థాయిలో మేకర్స్ రివీల్ చేస్తారు.అలాగే హైదరాబాద్ ఆర్ఎఫ్‌సీలో ఓ భారీ ఈవెంట్‌ని ఏర్పాటు చేసి, ఓ పాటను కూడా అక్కడ విడుదల చేయడానికి మేక ర్స్ సన్నాహాలు చేస్తు న్నారు.. 'కల్కి 289 8ఏడీ'గా ప్రభాస్ టైటిల్‌రోల్ చేస్తున్న ఈ చిత్రంలో అమితాబ్, దీపికా , దిషా పటానీ కీలక పాత్రలు పోష ి స్తున్న విషయం తెలిసి ందే. వైజయంతీ మూ వీస్ పతాకంపై అశ్వ నీద త్ నిర్మిస్తున్న ఈ చిత్రా నికి నాగ్ అశ్విన్ దర్శకుడు.



# సేనాపతి వచ్చేస్తున్నాడు

దేశాన్ని కేన్సర్‌లా పట్టి పీడిస్తున్న అవినీతిపై స్వాతంత్ర్య సమరయోధుడు సేనాపతి చేసిన పోరాటమే ఇతివృత్తంగా 1996లో విడుదలైన సినిమా 'భారతీయుడు'. ఈ సినిమా ఆరోజుల్లోనే పాన్‌ఇండియా హిట్‌గా నిలిచింది. దానికి సీక్వెలే 'భారతీయుడు2'. శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం జూలైలో పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది. 'భారతీయుడు'ని మించేలా విజువల్ వండర్‌గా 'భారతీయుడు 2'ను దర్శకుడు శంకర్ ఆవిష్కరిస్తున్నట్టు చిత్రబృందం చెబుతున్నది. అవినీతిపై సమరశంఖం పూరించిన స్వాతంత్ర్య సమరయోధుడు సేనాపతిగా మరోసారి కమల్‌హాసన్ తన నటవిశ్వరూపం చూపించనున్నట్టు మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్‌ని వినూత్నంగా ముంబయిలోని స్టార్‌స్పోర్ట్స్ ఛానల్‌లో ప్రారంభించడం విశేషం. జూన్ 1న చెన్నయ్‌లో ఈ మూవీ ఆడియో వేడుకను ప్రముఖుల సమక్షంలో ఘనంగా నిర్వహించనున్నట్టు చిత్ర నిర్మాత సుభాస్కరన్ తెలిపారు. ఎస్.జె.సూర్య, సిద్ధార్థ్, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్‌సింగ్, ప్రియా భవానీశంకర్, నెడుముడి వేణు, వివేక్, కాళిదాస్, జయరాం, గుల్షన్ గ్రోవర్, సముద్రఖని, బాబీ సింహా, బ్రహ్మానందం, జాకీర్ హుస్సేన్, తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అనిరుధ్ రవిచంద్రన్, కెమెరా: రవివర్మన్, ఎడిటింగ్: ఎ.శ్రీకర్‌ప్రసాద్, నిర్మాణం: లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ ప్రొడక్షన్స్.

# గెటప్ శ్రీను ప్రతిభకు హద్దులు లేవు

'ఈ తరం కామెడీ నటుల్లో నాకు ఇష్టమైన నటుడు గెటప్ శ్రీను. ఇప్పుడే తను హీరోగా నటించిన 'రాజు యాదవ్' ట్రైలర్ చూశాను. కొత్తదనం కనిపించింది. ఇందులో శ్రీను నవ్విస్తాడు, కవ్విస్తాడు, చక్కని వినోదాన్ని పంచుతాడు.' అని పద్మవిభూషణ్ చిరంజీవి అన్నారు. గెటప్ శ్రీను హీరోగా నటించిన 'రాజు యాదవ్' సినిమా ఈ నెల 24న విడుదల కానుంది. ఈ సందర్భంగా గెటప్ శ్రీను ఆదివారం చిరంజీవిని కలిసి ఆశీస్సులు అందుకున్నారు. చిరంజీవి ఇంకా మాట్లాడుతూ 'గెటప్ శీనుని చూస్తుంటే నాకు అప్పటి కామెడీ హీరో చలం గుర్తుకొస్తారు. గెటప్‌శ్రీను ప్రతిభకు హద్దులు లేవు అనిపిస్తుంది. కచ్చితంగా ఈ సినిమా మంచి విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాను' అని శుభాంకాంక్షలందించారు. కృష్ణమాచారి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి కె.ప్రశాంత్‌రెడ్డి, రాజేశ్ కల్లెపల్లి నిర్మించిన విషయం విదితమే.





# ఛాన్స్ కొట్టేసింది

భాషలకు అతీతంగా ఇటు దక్షిణాదిలో అటు బాలీవుడ్‌లో సినిమాలు చేస్తూ.. దేశవ్యాప్తంగా అభిమానుల్ని సంపాదించుకుంటూ.. సూపర్‌స్టార్‌గా అవతరించింది రష్మిక. ప్రస్తుతం ఆమె చేతిలో ఉన్నవన్నీ క్రేజీ ప్రాజెక్టులే. అల్లు అర్జున్ 'పుష్ప2', ధనుష్ 'కుబేర'లతోపాటు బాలీవుడ్‌లో రెండు క్రేజీ సినిమాలకు కమిట్ అయ్యింది రష్మిక. ఎంత బిజీగా ఉన్నా మంచి అవకాశం వస్తే మాత్రం డేట్స్ అడ్జస్ట్ చేసుకొనైనా ఆ సినిమా చేసేయడం రష్మిక ట్కస్టైల్.అందుకే ఆమె దగ్గరకి వచ్చిన మంచి పాత్రలు వెనక్కి వెల్లవ్. రీసెంట్‌గా అలాంటి మరో మంచి అవకాశమే నేషనల్ క్రష్‌ని పలకరించింది. తమిళ స్టార్ హీరో శివకార్తికేయన్ కథానాయకుడిగా శిబిచక్రవర్తి దర్శకత్వంలో రూపొందనున్న సినిమాలో ఛాన్స్ కొట్టేసింది రష్మిక. ఇది రష్మిక మాత్రమే చేయగలిగిన పాత్ర అని, అందుకే ఆమెను కలిశామని దర్శకుడు శిబిచక్రవర్తి చెబుతున్నారు. హిట్ సినిమాల్లో నటించడం, గొప్ప పాత్రలతో మెప్పించడం అందరికీ సాధ్యంకాదు. అందుకే రష్మిక లక్కీ.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038